## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వారా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers
JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:362 | బుధవారం ఆగస్ట్ 05, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కీలక వ్యాఖ్యలు

## ఇజ్రాయెల్ గొప్ప స్నేహితుల్లో మోదీ ఒకరు: నెతన్యాహు



భారత్ మా ముఖ్యమైన భాగస్వామి • సంబంధాలు మరింత బలోపేతం చేసుకుంటాం

- మోదీ మా గొప్ప స్నేహితుల్లో ఒకరు.
- భారత్‌తో సంబంధాలు మరింత బలోపేతానికి కృషి చేస్తున్నాం.
- ఇజ్రాయెల్ ఏకాకి అనే విమర్శలకు భారత్ మద్దతు స్ఫూర్తినిస్తోంది.
- రక్షణ, సాంకేతికత, వాణిజ్యం, ఆరోగ్యం, వ్యవసాయం తదితర రంగాల్లో సహకారం.
- ప్రపంచవ్యాప్తంగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో భారత్‌తో భాగస్వామ్యం మరింత కీలకం.

"మోదీ మా గొప్ప స్నేహితుల్లో ఒకరు. భారత్ మా ముఖ్యమైన భాగస్వామి. మాకు భారత్ నుంచి మద్దతు ఉంది."
-- బెంజమిన్ నెతన్యాహు,

### భారత్-ఇజ్రాయెల్ బలోపేతమవుతున్న బంధం

| రక్షణ సహకారం | ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ | వాణిజ్యం & పెట్టుబడులు | ఆరోగ్యం & వ్యవసాయం | సంస్కృతి & ప్రజా మధ్య బంధాలు |
|---|---|---|---|---|
| ఆధునిక ఆయుధాలు | సైబర్ సెక్యూరిటీ | ద్వైపాక్షిక వాణిజ్యం వృద్ధి | ఆరోగ్య సాంకేతికత | పర్యాటకం, విద్య, |
| సంయుక్త | అధునాతన సాంకేతిక | స్టార్టప్‌లు | నీటి నిర్వహణ | సాంస్కృతిక మార్పిడితో |
| పరిశోధనలు | రంగాల్లో భాగస్వామ్యం | పరిశ్రమలలో | వ్యవసాయ ఆవిష్కరణల్లో సహకారం | సంబంధాల బలోపేతం |

ఇరు దేశాల మధ్య కీలక పరిణామం



2లో

2026 ఫిబ్రవరిలో ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటనలో పలు కీలక ఒప్పందాలు కుదిరాయి.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కీలక ఖనిజాలు, రక్షణ, వాణిజ్యం, కార్మిక, ఆరోగ్య రంగాల్లో సహకార ఒప్పందాలు కుదిరాయి.

## డమ్మీ సీఎం.. జోకర్ క్యాబినెట్:

### విజయ్ సర్కార్‌పై స్టాలిన్ ఘాటు విమర్శలు





నటి త్రిషను ఉద్దేశిస్తూ డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు తమిళనాట రాజకీయ దుమారం రేపాయి. ఇందుకు సంబంధించిన కేసులో ఆయన అరెస్టయి.. బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ పరిణామాలపై ఉదయనిధి తండ్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ స్పందిస్తూ.. సీఎం విజయ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అహంకారం వినాశనానికి దారితీస్తుందని, అది నిరంతరం కొనసాగితే.. మరింత వేగంగా పతనమవుతారని దుయ్యబట్టారు. విజయ్.. ఓ అసమర్థ నాయకుడని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ సీఎం తన ఎక్స్ ఖాతాలో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.

2లో

## సింగరేణికి బీఆర్ఎస్ హయాంలో రూ.54వేల కోట్ల బకాయిలు: కిషన్‌రెడ్డి



- రూ.54 వేల కోట్ల బకాయిలు బీఆర్ఎస్ హయాంలోనే: కిషన్‌రెడ్డి
- సింగరేణిపై బహిరంగ చర్చకు సిద్ధమా? అని బీఆర్ఎస్‌కు సవాల్
- రాష్ట్రం నుంచి బకాయిలు వసూలు చేస్తాం అని స్పష్టం
- కేసీఆర్ కుటుంబం వల్లే సంస్థకు నష్టం అని ఆరోపణ
- మోదీపై అభ్యంతరకర పోస్టులు ఖండనీయం అన్నారు
- కేసు నమోదు చేసిన పోలీసులను బెదిరిస్తున్నారని ఆరోపించారు

దిల్లీ: సింగరేణికి ఎవరి హయాంలో నష్టం జరిగిందో చర్చించేందుకు బీఆర్ఎస్ సిద్ధమా? అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ కుటుంబం వల్ల ఆ సంస్థకు ఎంతో నష్టం జరిగిందని విమర్శించారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి రూ.54వేల కోట్ల బకాయిలు పెట్టిందని.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ మొత్తాన్ని వసూలు చేస్తామన్నారు.
ప్రధాని మోదీని విమర్శిస్తూ సోషల్ మీడియాలో కొందరు అభ్యంతరకర వీడియోలు పోస్ట్ చేశారని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసేలా రెచ్చగొట్టే వీడియోలు పెట్టారన్నారు. హైదరాబాద్‌లో భాజపా కార్యకర్త సాయికిరణ్ గౌడ్ ఫిర్యాదుతో కేసు నమోదైందని చెప్పారు. కేసు నమోదు చేసిన పోలీసులను ప్రభుత్వం బెదిరిస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు.

## పోలీసు ఉద్యోగాల భర్తీ.. సీఎం రేవంత్‌కు ఇంటెలిజెన్స్ కీలక రిపోర్ట్



- పోలీసు నియామకాలపై సీఎం రేవంత్‌కు ఇంటెలిజెన్స్ కీలక సమాచారం.
- భర్తీ ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నాలపై నిఘా హెచ్చరిక.
- డీజీపీ, ఉన్నతాధికారులతో సీఎం అత్యవసర సమావేశం.
- నియామకాలు పారదర్శకంగా, లోపాలు లేకుండా నిర్వహించాలని ఆదేశం.
- ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, రవాణాలో అప్రమత్తంగా ఉండాలని సూచన.
- పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశం.
- కోచింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచన.

హైదరాబాద్: పోలీసు ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్‌రెడ్డికి ఇంటెలిజెన్స్ వర్గాలు కీలక సమాచారం అందించాయి. నియామక ప్రక్రియను అడ్డుకోవాలని కొన్ని శక్తులు యత్నిస్తున్నాయని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో డీజీపీ సీవీ ఆనంద్, పోలీసు ఉన్నతాధికారులతో సీఎం అత్యవసరంగా చర్చించారు. భర్తీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. నియమ నిబంధనలను అనుసరించి లోపాలు లేకుండా చూడాలని, ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, రవాణాలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. కోచింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. నియామక పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం అరికట్టాలన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్‌కు హరీశ్ రావు లీగల్ నోటీసులు



హైదరాబాద్: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లీగల్ నోటీసులు పంపారు. తెలంగాణలో వర్షాలు పడకుండా హరీశ్ రావు ఆలయాలకు వెళ్లి క్షుద్రపూజలు చేశారంటూ మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై ఈ లీగల్ నోటీసులు పంపారు. ఆయన చేసిన వ్యాఖ్యలు పరువునష్టం కలిగించేలా ఉన్నాయని నోటీసుల్లో పేర్కొన్నారు. తనపై చేసిన తప్పుడు ఆరోపణలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు హరీశ్ రావు తరఫున ఆయన న్యాయవాది టీపీసీసీ చీఫ్‌కు నోటీసులు పంపారు.
రాజకీయ ప్రయోజనాల కోసం తన ప్రతిష్ఠను దెబ్బతీసే ఉద్దేశంతో తప్పుడు, నిరాధార ఆరోపణలు చేశారన్నారు. ఈ తరహా వ్యాఖ్యలపై ఇప్పటికే కాంగ్రెస్ నేతలు అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్ రెడ్డికి లీగల్ నోటీసులు పంపినట్లు నోటీసుల్లో ప్రస్తావించారు. ఆలయాల దర్శనాన్ని వక్రీకరించి రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించడం ప్రజాస్వామ్య రాజకీయ చర్చల స్థాయిని దిగజార్చే చర్య అని విమర్శించారు. పరువునష్టం కలిగించేలా ఉన్న ఆ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు ఆరోపణలను సరిదిద్దుతూ స్పష్టమైన ప్రకటన విడుదల చేసి, బేషరతుగా క్షమాపణ చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

## జూన్ 2న హరీశ్‌రావు తిరుచ్చి ఎందుకు వెళ్లారు?: మహేశ్‌కుమార్ గౌడ్



హైదరాబాద్: క్షుద్రపూజలు చేయడం బీఆర్ఎస్‌కు అలవాటేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. ఇటీవల మాజీ మంత్రి హరీశ్‌రావు తిరుచ్చి, శివమొగ్గలోని ఆలయాలకు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు.

2లో

## సౌర విద్యుత్ కనెక్షన్లకు ప్రాధాన్యం

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



సౌర విద్యుత్ ద్వారా లక్షలాది కనెక్షన్ల లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రైతులకు పెద్ద ఎత్తున వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నామని చెప్పారు. భారీగా రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. విద్యుత్ రంగంపై ప్రభుత్వం ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిందని మంత్రి అన్నారు. పవర్ సెక్టార్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేశామన్నారు.

2లో

## నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో జల్ జీవన్ పనుల వేగం



- తీర ప్రాంత తాగునీటికి జల్ జీవన్ భద్రత
- లక్ష్యం దిశగా అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులు
- రెండు ప్రాజెక్టుల కింద రూ.270 కోట్ల విలువైన పనులు పురోగతి
- 400 కిలోమీటర్లకు పైగా పైప్‌లైన్ నిర్మాణం పూర్తి
- నాణ్యత ప్రమాణాలను స్వయంగా పరిశీలిస్తా
- ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై పవన్ సమీక్ష

2లో

## సూపర్ ఎల్నినో వర్షాభావ పరిస్థితులపై ప్రతీ రైతుకు అవగాహన కలిగించాలి

### అర్హులైన ప్రతీ రైతు, కౌలు రైతులు పంటల భీమా పథకంలో నమోదు కావాలి

- పేదల ఇళ్లను పొంది, ఏళ్లుగా పట్టించుకోని వారికి రద్దు చేసి, వాటిని అర్హులైన వారికికేటాయించాలి
- ఏలూరులో పారిశుద్ధ్యం మరింత మెరుగుపరచాలి
- జిల్లా సమీక్షా సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ,జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్




2లో

సూపర్ ఎల్నినో కారణంగా వర్షాభావ పరిస్థితులపై క్షేత్రస్థాయిలో రైతాంగానికి అవగాహన కలిగించి ప్రత్యామ్నాయ పంటలు వేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం జిల్లా సమీక్షా సమావేశం ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో ఎల్నినో పరిస్థితులు, వర్షపాతం పరిస్థితులు, భూగర్భ జలాల స్థితి, 22ఏ మరియు దేవాదాయ శాఖ సంబందించిన అంశాలు, వరదల పరిస్థితి,

# సంపాదకీయం

## కాలానికి కత్తిరింపులు.. యుగాలకు కుదింపులు!

కాలాన్ని కత్తిరించవచ్చు! యుగాలను కుదించవచ్చు! వినటానికి ఇదంతా వింతగానూ అనిపించొచ్చు! కృతకంగానే కనిపించొచ్చు! కానీ ఈ కృతకత్వమే ఇప్పుడు మహాకార్యంలా సాగిపోతోంది. ఎన్సీఈఆర్టీ (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్) పాఠ్యపుస్తకాల్లో ఈ కృత్రిమ కత్తిరింపులు సాగిపోతూనే ఉన్నాయి. మరోవంక నగరాల పేర్లూ మారిపోతున్నాయి. ఎందుకు ఇదంతా జరుగుతోందని ప్రశ్నించుకుంటే ఒక దృష్టి కనపడుతుంది. చరిత్ర గురించి ఒక అంచనా స్పష్టమవుతుంది. కాలాల కత్తిరింపులకూ యుగాల కుదింపులకూ మూలాలన్నీ ఇందులోనే ఉన్నాయి. క్రీస్తుశకం 1200లకు ముందు మనకంతా స్వర్ణయుగమేననీ ఆ తర్వాతే బానిసయుగం మొదలైందనే అంచనాతోనే పాఠ్యపుస్తకాల్లో ఈ మార్పులు జరుగుతున్నాయి. బానిసయుగం క్రీస్తుశకం 1200లోనే ఎందుకు ప్రారంభమైందన్న భావనకు అనూహ్యమైన కారణమేమీ లేదు. ముస్లిం సుల్తానుల పాలనతో (1206) బానిసయుగం మొదలైందనే ఆలోచనే దీని వెనుక ఉంది. ఈ బానిస యుగాన్ని ముస్లిం పాలనకే పరిమితం చేయలేదు. బ్రిటిషు పాలనకూ విస్తరించారు. కానీ ప్రధానంగా దాన్ని ముస్లిం నవాబులు, మొఘలు పాదుషాల పాలన చుట్టూ కేంద్రీకరించి, చరిత్ర పాఠాల్లో సంస్కరణలు మొదలుపెట్టారు. నవాబులు, పాదుషాల పాలనకు అధిక ప్రాధాన్యం ఇచ్చి మన చరిత్ర పాఠ్యపుస్తకాలను తయారుచేశారనీ.. అంటే బానిసయుగంపై అనుచితంగా దృష్టిపెట్టారనీ.. దీన్ని సవరించటమే తమ ఉద్దేశమని ఎన్సీఈఆర్టీ సమర్థించుకుంది. పాలకపార్టీ నేతలు కూడా దాన్నే పదేపదే చెప్పారు. మొత్తంమీద మన చరిత్రలో 700 సంవత్సరాల 'బానిసత్వం'పై 2014 తర్వాత చర్చ బాగా మొదలైంది. ప్రధాని మోదీ దీని గురించి పలుచోట్ల విపులంగా మాట్లాడారు. 'భారతదేశం సుమారు 700 సంవత్సరాలు బానిసత్వాన్ని అనుభవించింది. ఈ దీర్ఘకాల బానిసత్వం వల్ల మన ఆత్మవిశ్వాసం, మన సంస్కృతి, మన జాతీయ చైతన్యం దెబ్బతిన్నాయి. ఇప్పుడు ఆ బానిస మనస్తత్వం నుంచి పూర్తిగా బయటపడాలి. స్వతంత్ర భారతదేశం తన వారసత్వంపై గర్వపడుతూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి'. ఇవి ప్రధాని మోదీ అన్న మాటలు. ఇందులో 'మన ఆత్మవిశ్వాసం', 'మన సంస్కృతి', 'మన జాతీయ చైతన్యం' అన్న మూడు విషయాలు చాలా కీలకమైనవి. ఈ మూడు 700 సంవత్సరాల కాలంలో దారుణంగా దెబ్బతిన్నాయనటానికి చరిత్రలో మనకు ఆధారాలు దొరకవు. సంపద సృష్టించే శ్రామికవర్గాలు ఏ దశలోనూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదు. రైతులు పంటలు పండిస్తూనే వచ్చారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవటమూ మానలేదు. సంపదను పెంచటంలో అలసత్వాన్నీ ప్రదర్శించలేదు. పొగాకు, మిరపకాయ, మొక్కజొన్న, బంగాళాదుంప, టమాటా, బొప్పాయి, జీడిపప్పు, అనాసపండు, సీతాఫలం, పుచ్చకాయ, కర్బూజ, బాదం, పాలకూర, దానిమ్మ లాంటివన్నీ 'బానిసత్వ' కాలంలోనే విదేశాల నుంచి ఇక్కడకు వచ్చాయి. ఇవన్నీ రైతులు స్వీకరించి ఇక్కడ సాగుచేశారు. కొన్నిటిని విస్తృతంగానూ, కొన్నిటిని పరిమితంగానూ పండించారు. వస్త్రపరిశ్రమ అభివృద్ధికి విశేషంగా తోడ్పడిన చరఖా (స్పిన్నింగ్ వీల్), పత్తిని ఏకే విల్లు, తివాచీల అల్లిక, మెరుగుపూత పూసిన మట్టిపాత్రలు, బావుల నుంచి నీటిని తోడటాన్ని సులభతరం చేసిన పర్షియన్ చక్రం (ధున్కీ), కాగితం తయారీ, తుపాకులు, ఫిరంగుల నిర్మాణం, కమానులు, గుమ్మటాలు నిర్మించే శిల్పచాతుర్యం, సున్నపు గారా (లైమ్ మోర్టార్), ముద్రణ యంత్రం, ఇనుము--ఉక్కు పరిశ్రమల్లో నాణ్యతా ప్రమాణాలు పెరగటం లాంటివన్నీ 'బానిసత్వ' యుగంలోనే దేశంలో ప్రవేశించి విశేషమార్పులకు దోహదం చేశాయి. వ్యవసాయం, చేతివృత్తులు, పరిశ్రమల తీరును తీవ్రంగా ప్రభావితం చేసిన ఆ కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను ఆత్మవిశ్వాసం కోల్పోయిన ప్రజలు అంత తేలికగా అందుకోలేరు. ప్రయోగశీలతే ఆత్మవిశ్వాసంపై ఆధారపడి ఉంటుంది.

పాలకులది ఇస్లాం మతం కాబట్టి, రాజకీయ కారణాలతో వారు కొన్నిచోట్ల గుళ్లు గోపురాలను ధ్వంసం చేసిన ఘటనలను దృష్టిలో పెట్టుకుని 700 సంవత్సరాల కాలాన్ని మన సంస్కృతి బాగా దెబ్బతిన్న యుగంగా భావించలేం. కులంపై ఆధారపడిన మన సామాజిక వ్యవస్థను ముస్లిం పాలకులు విచ్ఛిన్నం చేయలేదు. అలా విచ్ఛిన్నం చేయాల్సిన రాజకీయ అవసరం వాళ్లకి కనిపించలేదు. ఆ అవసరం ఉండి ఉంటే దాన్ని చేసి ఉండేవాళ్లేమో. ఏ యుగంలోనైనా రాజకీయ అవసరం దేన్నైనా చేయిస్తుంది. కులవ్యవస్థ వల్ల పన్నులను రాబట్టడం సులభం అయింది. శిస్తులు, పన్నులు వసూలుచేసే జమీందార్లూ రైతు కులాల నుంచే వచ్చారు. వాళ్లకు తోడుగా ఉండే మజుందార్లు, మున్సీలు, కరణాలు, కులకర్ణీలు, దేశ్‌పాండేలు బ్రాహ్మణ కులాల నుంచే వచ్చారు. వీళ్లపైనే ఆధారపడి ముస్లిం పాలకులు అధికారాన్ని చలాయించారు.

ఏ సంస్కృతీ మార్పుచెందకుండా ఉండదు. 700 ఏళ్లల్లో భారత్ అనేక సంస్కృతుల ప్రభావానికి లోనైంది. అన్యమతాల ప్రభావంతో సర్వం నాశనమైందనుకుంటే అంతా చీకటిగానే కన్పిస్తుంది. ఎంతో గొప్ప సాహిత్యాన్ని సృష్టించిన భక్తి ఉద్యమం ఆ 700 ఏళ్ల కాలంలోనే బలపడి ప్రజలపై విశేష ప్రభావాన్ని కలగచేసింది. బలవంతపు మతమార్పిడులు పెద్దఎత్తున జరిగి ఉంటే మన సమాజ ముఖచిత్రమే మారిపోయి ఉండేది. ఇక మధ్యయుగాల్లో జాతీయ చైతన్యం గురించి ఎక్కువగా చెప్పుకోటానికి ఉండదు. మనమందరం ఒక జాతికి చెందినవారమనే భావన మధ్యయుగాల్లో ఎక్కడా లేదు. ఇది భారతదేశానికే పరిమితమైంది కాదు. యూరపులోనూ ఆనాడు జాతీయ భావన లేదు. దేశమంతా అనేక రాజ్యాలుగా విడిపోయి ఉన్న కాలంలో మనమంతా భారతీయులమనే భావననే ఊహించలేం. జాతీయ భావన ఉంటే హిందూ పాలకులు ఏకమై ఉండేవారు. విదేశాల నుంచి వచ్చిన పాలకులకు వ్యతిరేకంగా సంఘటితం అయ్యేవారు. అదెప్పుడూ జరగలేదు. హిందూ పాలకులు ముస్లిం సైన్య విభాగాలను ఏర్పాటుచేసుకుని శత్రువులపై దండెత్తిన ఘటనలు బోలెడు ఉన్నాయి. ఆనాడు విధేయత కులాలకు, తెగలకు, చిన్న ప్రాంతాలకు మాత్రమే పరిమితమై ఉండేది.

ప్రతి యుగంలోనూ మంచిచెడులు ఉంటాయి. ఒక మతానికి చెందిన పాలకులందరినీ ఒకేగాటన కట్టటం సంకుచితమే అవుతుంది. మతదృష్టితో 700 సంవత్సరాల చరిత్రను కుదించివేసి, ఆ కాలంలో వచ్చిన మార్పులను విద్యార్థులకు సమగ్రంగా పరిచయం చేయకపోతే జరిగే నష్టమే ఎక్కువ. మనకు ఇష్టమున్నా లేకపోయినా మొఘలు సామ్రాజ్యకాలంలో దేశంలో ఎన్నో మార్పులు వచ్చాయి. పాలకుల మతం ఏదైనా పాలన జనరంజకంగా ఉందా? జనవినాశనంగా ఉందా? అన్నదే ప్రధానంగా చూడాలి. ప్రపంచ వస్తుసేవల ఉత్పత్తిలో (జీడీపీ) మొఘల్ పాలన ఉచ్ఛదశలో ఉన్నకాలంలో (1700) భారత్ వాటా 25శాతం ఉండేది. చైనా వాటా కూడా ఇంచుమించు అంతే. రెండు దేశాల జనాభా కూడా సమానంగానే ఉండేదని చరిత్రకారులు లెక్కలు కట్టారు. వస్త్ర ఎగుమతుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానాన్ని సంపాదించింది.

## సౌర విద్యుత్ కనెక్షన్లకు ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

వైసీపీ హయాంలో విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం చేశారని విమర్శించారు. అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు వల్ల నష్టాలు జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టామని తెలిపారు. గత ఏడాది కొంతమేర విద్యుత్ ఛార్జీలు తగ్గించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు కొనసాగుతోందని వెల్లడించారు. ట్రాన్స్‌మిషన్ లైన్ల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజల నుంచి వినతులు వచ్చాయని.. రెవెన్యూ, భూ, విద్యుత్, పెన్షన్ సమస్యలపై వినతులను స్వీకరించామన్నారు. జిల్లా కలెక్టర్లు, అధికారులు, ఎస్పీలతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అందిన అర్జీలన్నింటినీ త్వరితగతిన పరిష్కరిస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు.

## సూపర్ ఎల్నినో వర్షాభావ పరిస్థితులపై ప్రతీ రైతుకు అవగాహన కలిగించాలి

మొదటిపేజీ తరువాయి

తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు లతో కలిసి ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సూపర్ ఎల్నినో కారణంగా జిల్లాలో సాధారణం కన్నా 34 శాతం తక్కువగా వర్షపాతం నమోదైందన్నారు. ఇతర జిల్లాలతో పోలిస్తే కొంత మెరుగుగా ఉన్నప్పటికీ జిల్లాలోని వర్షాభావ పరిస్థితులు ఉన్న 15 మండలాల్లో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకుని, రైతులకు ఎటువంటి పంట నష్టం కలగకుండా వర్షాభావ పరిసితులపై నియోజకవర్గాలలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రైతులకు అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ పంటలు వేసేలా చర్యలు తీసుకొని, పిఎండిఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) కిట్లు అందించాలన్నారు. జిల్లాలో ఇప్పటికే 66 వేల 293 పిఎండిఎస్ కిట్లు రైతులకు అందించడం జరిగిందని, మరో 35 వేల కిట్లు అందించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు మంత్రి ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలు వేసే రైతులకు సబ్సిడీ పై విత్తనాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జిల్లాలోని అర్హులైన ప్రతీ రైతుని పంటల భీమా పథకంలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోదావరి, కృష్ణా డెల్టాలలో ముందుగా త్రాగునీటి ప్రాధాన్యత ఇవ్వాలని, శివారు ప్రాంతాలకు సైతం త్రాగునీరు అందేలా చూడాలని, అనంతరం మిగులు జలాలను సాగుకు వినియోగానికి ఇరిగేషన్ శాఖ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, సాగునీటి వినియోగదారుల సంఘాలు ప్రతినిధులతో కలిసి చర్చించి సాగునీటి సరఫరా విషయంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. కాల్వల ద్వారా సాగునీటిని అక్రమంగా మోటార్ల ద్వారా దారిమళ్లించకుండా మండల స్థాయి నిఘా బృందాలు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పేదల గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. గృహాలు మంజూరై, ఇంకా గృహాలు తీసుకోకుండా ఉన్న వారికి గృహాలు రద్దుచేసి, వాటిని అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. మంజూరైన గృహాలు తీసుకోవకుండా తాత్సారం చేసే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో పంచాయతీరాజ్, రహదారులు, భవనాల శాఖల పరిధిలోని రోడ్లకు మరమ్మతులు చేయాలనీ, గుంతలకు మరమ్మత్తులు చేయాలనీ మంత్రి పంచాయతీరాజ్, రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఏలూరు నగరంలో పారిశుద్ధ్య పరిస్థితులు మరింత మెరుగుపరచాలన్నారు. రోడ్లపై చెత్త, డ్రైన్లలో మురుగునీరు నిల్వ ఉండకుండా చేసిన పారిశుద్ధ్య పనులు స్పష్టంగా కనపడేలా పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. 22ఏ వివాదాస్పద భూములకు సంబంధించి ప్రజల నుండి వినతులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వరదలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా ముందుగానే పటిష్టమైన ప్రణాళిక రూపొందించి అమలు చేయాలన్నారు. డిఆర్సి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తదుపరి సమావేశం నాటికి అధికారులు స్పష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ సూపర్ ఎల్నినో పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులపై జిలాల్లోని రైతులకు తెలియజేసి కలిగించి ప్రత్యామ్నాయ పంటలు వేసేలా అవగాహన కలిగించామన్నారు. 22ఏ కేసుల పరిష్కారంలో ఏలూరు జిల్లా రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచిందన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో పేదల ఇళ్ల నిర్మాణంలో ఇల్లు మంజూరైన కొందరు లబ్ధిదారులు వారికి నిర్మించిన ఇల్లు తీసుకోలేదని, వారి వివరాలు కూడా అధికారులకు తెలియడంలేదని, అటువంటి వారికి కేటాయించిన ఇళ్లను రద్దుచేసి, అర్హులైన వారికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏలూరు పట్టణంలో చిన్నపాటి వర్షానికే రోడ్లు జలమయం అవుతున్నాయని, డ్రైన్లలో సిల్ట్ తొలగించి ముంపును తొలగించాలని కోరారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మురుగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గత సమావేశంలో కోరిన కొప్పాక-పెదకడిమి బస్సు సర్వీస్ ఏర్పాటుపై కృతజ్ఞతలు తెలిపారు. బాపిరాజుగూడెం, విజయరాయి, నడింపల్లి, జానంపేట గ్రామాలలో విద్యార్థుల పాఠశాలల కోసం ఏలూరు నుండి వచ్చే సర్వీస్ ను 30 ని.ల ముందుగా ఏర్పాటుచేయాలని కోరారు. కొద్దగూడెం, తాళ్లగూడెం,, వీరమ్మకుంట, పెదపాడు బస్సును పునరుద్దరించాలన్నారు. పైడిచింతపాడు లో పేదల ఇళ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్ మెటీరియల్, సొమ్మును తీసుకుని ఇళ్ళు కట్టలేదని, కాంట్రాక్టర్ నుండి రెవిన్యూ రికవరీ ఆక్ట్ కింద కేసు నమోదు చేయాలన్నారు. కుండా 2014-19 సమయంలో ఎన్టీఆర్ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు ఇంకా చెల్లించలేదని, సదరు బిల్లులు చెల్లింపునకు చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. ఏలూరు-పూనుకొల్లు రోడ్డులు 4 బ్రిడ్జ్ ల నిర్మాణ పనులను పూర్తిచేయాలని కోరారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలో క్రొవ్విడి రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, రోడ్లు మంజూరు చేయాలనీ కోరారు. ఉంగుటూరు నియోజకవర్గంలో పేదల ఇళ్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ట్రైనీ కలెక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, ఆర్డీఓ లు లక్ష్మి ప్రసన్న, రమణ, డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న) ఆర్టీసీ ప్రాంతీయ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, వడ్డీలు కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 2న హరీశ్‌రావు తిరుచ్చి ఎందుకు వెళ్లారు?: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడారు. "ఈ ఏడాది జూన్ 2న తిరుచ్చి, జులై 23న శివమొగ్గలోని ఆలయాలకు హరీశ్‌రావు వెళ్లారు. దీనికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయి. ఆయా తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో చెప్పాలి. హరీశ్‌రావు దీనిపై స్పష్టత ఇవ్వాలి. ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరు. ఎంతో మంది త్యాగాలు చేస్తే తెలంగాణ వచ్చింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో రాష్ట్రానికి చేసిందేమీ లేదు.. అందుకే ఆ పార్టీకి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. ఇప్పటికైనా క్షమించాలని తెలంగాణ ప్రజలను ఆ పార్టీ కోరాలి" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

## నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో జల్ జీవన్ పనుల వేగం

మొదటిపేజీ తరువాయి

మంగళగిరి, ఆగస్టు 4 : ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో జల్ జీవన్ మిషన్ కింద అమరజీవి జలధార ప్రాజెక్టు ద్వారా ఆయా జిల్లాల పరిధిలోని తీర ప్రాంత గ్రామాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో 33 లక్షల మందికి దాహార్తి తీర్చే బలమైన సంకల్పాన్ని ఈ ప్రాజెక్టుల ద్వారా ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. నిర్ణీత గడువులోపు ముఖ్యమైన నిర్మాణాలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ జల్ జీవన్ పనుల వేగం మరింత పెంచాలని స్పష్టం చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో చేపట్టిన జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై పవన్ కళ్యాణ్ సమీక్షించారు. ఇన్ టేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లతోపాటు పైప్‌లైన్ల నిర్మాణం వంటి కీలక పనుల పురోగతికి సంబంధించిన వివరాలపై ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులతో సమీక్షించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో రూ.3,050 కోట్లతో చేపట్టిన పనులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సాగుతుండడంపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పనుల పురోగతి వివరాలు ఈ సమీక్షలో పనుల వివరాలను అధికారులు తెలియజేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రూ.1,650 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాన్ని 10 నియోజకవర్గాల పరిధిలో సుమారు 20 లక్షల మందికి తాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రెండు ఇంటేక్ వెల్స్, యాక్సెస్ బ్రిడ్జిల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్టు అధికారులు తెలిపారు. 111 ఓఎఆ, 75 ఓఎఆ సామర్థ్యాలతో ఏర్పాటు చేస్తున్న నీటి శుద్ధి కేంద్రాల్లో ఒకటి నిర్మాణ దశలో ఉన్నట్టు వివరించారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు కోసం రూ.151 కోట్లకు పైగా ప్రభుత్వం వెచ్చించగా, 182 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణం పూర్తయింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో రూ.1,400 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు ద్వారా సుమారు 13.50 లక్షల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీనికి సంబంధించి ఇంటేక్ వెల్, యాక్సెస్ బ్రిడ్జి, 155 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి శుద్ధి ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి.

## ఇజ్రాయెల్ గొప్ప స్నేహితుల్లో మోదీ ఒకరు: నెతన్యాహు

మొదటిపేజీ తరువాయి

ఇంటర్నెట్ డెస్క్: భారత ప్రధాని నరేంద్ర మోదీ పై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రశంసలు కురిపించారు. తమ దేశానికి ఉన్న గొప్ప స్నేహితుల్లో మోదీ ఒకరని పేర్కొన్నారు. భారత్‌ను తమ ముఖ్యమైన భాగస్వామిగా అభివర్ణించారు. ఇజ్రాయెల్ ఏకాకి అని చాలామంది విమర్శిస్తున్నారని.. కానీ తమకు భారత్ నుంచి మద్దతు ఉందన్నారు. ఆ దేశంతో సంబంధాలు మరింత బలోపేతం చేసుకోవడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. ఇజ్రాయెల్ భాగస్వామ్య దేశాల గురించి మాట్లాడుతూ నెతన్యాహు ఈ వ్యాఖ్యలు చేశారు.

ఇటీవలి కాలంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు బలోపేతమయ్యాయి. రక్షణ, సాంకేతికత, వాణిజ్యం, విస్తృత వ్యూహాత్మక సహకారం, ఇతర రంగాలలో రెండు దేశాలు పరస్పర సహకారాన్ని పెంపొందించుకుంటున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో మోదీ.. ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లినప్పుడు పలు కీలక ఒప్పందాలు చేసుకున్నారు. వాటిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కీలక ఖనిజాలు, రక్షణ, వాణిజ్యం, కార్మిక, ఆరోగ్య సంరక్షణ రంగాలలో సహకారం వంటివి ఉన్నాయి

## అమరావతి సెఫ్ట్ ఫైనాన్స్ ప్రాజెక్ట్

మొదటిపేజీ తరువాయి

సూర్యలంక గోవాకంటే మంచి టూరిజం ప్రాంతంగా మారుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చినట్లే.. రాయలసీమ రాయల్‌గా మారుతుందని ఆకాంక్షించారు. ఇండియా ఎమర్జింగ్ నాలెడ్జ్ , సిమెంట్, స్టీల్, స్పెస్ సిటీ, డ్రోన్‌ల వంటి వాటిపై దృష్టిపెట్టామని వెల్లడించారు. స్వర్ణగిరి అశోకాకు 4వ రాజధానిగా పనిచేసిందని తెలిపారు. ఇప్పుడు జొన్నగిరిని స్వర్ణగిరిగా మార్చామని తెలిపారు. గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. దీనికోసం ప్రభుత్వ - ప్రైవేటు సపోర్టుతో లక్ష కోట్లకోసం ప్లాన్ చేస్తున్నామని పేర్కొన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కాకుండా.. ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈరోజు రాష్ట్రంలో నీటి శాతాన్ని మానిటర్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పీపీపీ ఒక రియాలిటీ అని.. 390 ప్రాజెక్టులను పీపీపీ కింద కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇక్కడ పీపీపీ వద్దంటారని... భోగాపురం విమానాశ్రయం మాత్రం తమది అని వైసీపీ నేతలు చెబుతారన్నారు. భోగాపురం పీపీపీలో నిర్మించలేదా..? అని ప్రశ్నించారు. స్వయం బ్రాండ్ ద్వారా 60 అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా దీనిని ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఎస్‌హెచ్‌జీ డిజిటలైజేషన్ పూర్తి అయిపోయిందని తెలిపారు. భారతదేశానికి అనేక సమస్యలు ఉన్నాయన్నారు. జేగురుపాడు ప్రాజెక్టు లీజు పూర్తి అవడంతో ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేశారని తెలిపారు. నెల్లూరు, తిరుపతి గో÷-డలెన్ క్వార్డ్రలేటర్ విధానంలో పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేశామని వెల్లడించారు. భోగాపురం విమానాశ్రయం నుంచి హైదరాబాద్, చిత్తూరు, చెన్నై కనెక్టింగ్ సాధ్యమవుతుందని చెప్పుకొచ్చారు. పీ3 దేశానికి సంపద తెచ్చిందని.. ఇప్పుడు తాము పీ4 అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పీ4 కింద 2లక్షల 40వేల మందికి హ్యాండ్ హోల్డింగ్ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇది గేమ్‌ఛేంజర్ అవుతుందని తెలిపారు. తద్వారా హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాకారమవుతుందని ఉద్ఘాటించారు. వేల్ఫేర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చి వారికి ఎంపవర్‌మెంట్‌కు ఉపయోగిస్తున్నామని వివరించారు. వారి పిల్లలను ఉన్నత చదువులతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. బీసీలకు 118లక్షల లబ్ధిదారులకు న్యాయం చేశామని స్పష్టం చేశారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయింపుల్లో ప్రాధాన్యం కల్పించామని చెప్పుకొచ్చారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్‌లు డిఫెక్ట్ అయ్యాయని పేర్కొన్నారు. ఏపీకి 34శాతం ఆదాయం వ్యవసాయం నుంచి వస్తోందని.. లైవ్ స్టాక్, ఆక్వా నుంచి ఆదాయం వస్తోందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్యాడీ నుంచి వచ్చే ఆదాయం తక్కువ అని చెప్పుకొచ్చారు. అవసరమైన చోట ప్రకృతి సేద్యానికి వెళ్లాలని చెబుతున్నామని అన్నారు. 20 లక్షల ఎకరాలు న్యాచురల్ ఫార్మింగ్ కింద మనం చేస్తున్నామని వివరించారు. దీనికి సంబంధించి అవార్డు కూడా వచ్చిందని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య దేశాల్లో ఎక్కడా సరైన నాయకత్వం లేదని.. కేవలం ఇండియాలోనే మాత్రమే ఉందని తెలిపారు. ఎల్‌నినో లాంటివి వచ్చినా నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కాదని వైసీపీ హయాంలో వదిలేశారని.. కానీ అక్కడే అభివృద్ధి చేసి చూపిస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. కొందరు డేటాసెంటర్ గురించి తెలియకుండా మాట్లాడుతున్నారని అన్నారు. పీపీపీ మోడ్‌లో ఆయా ప్రాజెక్టులు నిర్మిస్తే వద్దని చెబితే ఎలా అని ప్రశ్నించారు. విదేశాల్లో సాంకేతికతకు ఆయువుపట్టు లాంటి వ్యాలీలు వస్తుంటే ఎందుకు ఇండియాలో రాకూడదని ప్రశ్నించారు. వేల్ఫేర్ ఇవ్వాలనే వారు అభివృద్ధి గురించి పట్టించుకోవాలని.. ప్రజలు కూడా ఈ విషయాన్ని ఆలోచించాలని సూచించారు. అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం ఏంటో కూడా ఆలోచించాలని అన్నారు. ప్రతిసంవత్సరం ఇలా ప్రజల ముందు ఉంచుతానని అన్నారు. దీనిపై చర్చ జరగాలని తెలిపారు. ప్రతి ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి అవుతుందనేది టైం లైన్ పెట్టి చెబుతామని స్పష్టం చేశారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌లో 49 ప్రాజెక్టుల్లో రూ.10లక్షల కోట్ల పెట్టుబడి పెడితే 24 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. ఇండియాలో అత్యంత వేగంగా విశాఖపట్నం అభివృద్ధి చెందుతుందని వివరించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై.. సీఎం చంద్రబాబు పరోక్షంగా సెటైర్లు వేశారు. గొడ్డలి పార్టీకి నేరాలు చేయడం అలవాటైందని ఎద్దేవా చేశారు. సీసీటీవీ ఫుటేజ్ సమీపంలో నేరాలు చేసి గొడ్డలి పార్టీ నేతలు దొరికి పోతున్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. 2019 నుంచి 2024 వరకు చివరకు ఆర్టీజీఎస్‌ను కూడా సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. వ్యవస్థలు అన్నింటిని సర్వనాశనం చేశారని ఆగ్రహించారు. డెఫిసిట్ ÷నాన్స్‌ను కూడా 2026 వరకు వాడాల్సిన మొత్తాన్ని 2024లోనే వైసీపీ హయాంలో వాడారని మండిపడ్డారు. ఆ పార్టీ నేతలు చేస్తున్న నేరాలను తాము అడ్డుకుంటున్నామని.. వారి అరాచకాలను సాగనీవబోమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## డమ్మీ సీఎం.. జోకర్ క్యాబినెట్:

మొదటిపేజీ తరువాయి

"కావేరీ నదీ జలాలు, మేకెదాటు ప్రాజెక్ట్ వ్యవహారంలో తమిళనాడు హక్కులను అణచివేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. దాన్ని ఖండించేందుకు తంజావూరులో డీఎంకే ఆందోళన కార్యక్రమం చేపట్టింది. అందులో ఉదయనిధి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ విమర్శలకు బదులుచెప్పే ధైర్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని లేదు. అందుకే వాటిపై దృష్టి మరల్చేందుకు ఉదయనిధిని అరెస్ట్ చేసింది. మన



సీఎం విజయ్ కావేరీ నీటిని తీసుకురాలేరు. ఆయనో డమ్మీ సీఎం. ఇక, ఆయన మంత్రులు ఒక సినిమా (జననాయగన్‌ను ఉద్దేశిస్తూ)ను పట్టుకుని వేలాడుతున్నారు. రాష్ట్రంలో ఓ జోకర్ క్యాబినెట్ అధికారంలో ఉంది" అని స్టాలిన్ విమర్శించారు.

"శాసనసభలో ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న ఉదయనిధి పట్ల పోలీసులు దారుణంగా వ్యవహరించారు. ఇంటికొచ్చి అరెస్టు చేసి.. తంజావూరుకు తీసుకెళ్లారు. కోర్టు విచారణ సందర్భంగా ఉదయనిధిని కస్టడీలోకి తీసుకొనే ఉద్దేశం లేదని ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు. మరి అలాంటప్పుడు ఆయనను తంజావూరుకు ఎందుకు తరలించారు? ఎందుకు అన్ని కేసులు పెట్టారు. కోర్టు ఆదేశాలు ప్రభుత్వానికి చెంపపెట్టు" అని మాజీ సీఎం ఎద్దేవా చేశారు.

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. తనను విమర్శిస్తున్న వారందరినీ విజయ్ అరెస్టు చేయిస్తున్నారని స్టాలిన్ దుయ్యబట్టారు. చెన్నైలోని మెరీనా బీచ్ వద్దకు ఆందోళనకారులను రానివ్వడం లేదని, నీట్ వ్యతిరేక ర్యాలీని కూడా అనుమతించట్లేదని ఆరోపించారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలకు ముందు ఉదయనిధి అరెస్టు కుట్రపూరిత చర్యేనని స్టాలిన్ మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలకు తమ నేతను దూరంగా ఉంచాలనే ఉద్దేశంతోనే ఉదయనిధిపై తప్పుడు కేసులు పెట్టించారని విమర్శించారు. తన కుమారుడు ఎవరిపైనా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయలేదని, ఒకవేళ అలా చేసినట్లు నిరూపిస్తే తక్షణమే క్షమాపణలు చెబుతాడని స్టాలిన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. సీఎం విజయ్ ఇకనైనా రీల్స్ క్రియేట్ చేయడం మాని.. తన బాధ్యతలను గుర్తించి దానికి అనుగుణంగా వ్యవహరించాలన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 4, 2026:**





ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు సురక్షితమైన వాతావరణంతో పాటు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారి, మున్సిపల్ చైర్‌పర్సన్, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్లతో కలిసి పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగిన ముల్కలగూడ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రాంగణంలో నిల్వ ఉన్న వర్షపు నీటిని పరిశీలించి, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమీప ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను తాత్కాలికంగా తరలించిన చర్యను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులను తరలించిన సమీప ప్రభుత్వ పాఠశాలను సందర్శించి తరగతి గదులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ప్రతికూల పరిస్థితులలోనూ విద్యా బోధన నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులలో ఎలాంటి ఆందోళన లేకుండా సానుకూల వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన అన్ని సౌకర్యాలను వెంటనే అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి తరగతి గదులు, గ్రంథాలయం, త్రాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలపై అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, గ్రంథాలయ వినియోగం, క్రమబద్ధమైన బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొనేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.
అనంతరం దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో పర్యటించిన ప్రభుత్వ పథకాల అమలును పరిశీలించారు. మండల తహసీల్దార్‌తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి నిర్మాణాల పురోగతి, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, ఎదురవుతున్న సమస్యలపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామంలోని పల్లె దవాఖానను సందర్శించి ఓ.పి. నమోదు, ఔషధ నిల్వ రిజిస్టర్లు, తల్లి–శిశు ఆరోగ్య సేవల రికార్డులు, టీకాల నమోదు వివరాలను పరిశీలించారు. దవాఖానలో మందుల లభ్యత, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణపై వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను సందర్శించి తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, వంటశాల, భోజనశాల, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం ప్రతిరోజూ అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాప్రగతికి విశేష కృషి చేస్తాం -- తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ,







**•ఆచార్య భట్టు రమేష్ కూరపాటి వెంకటనారాయణలకు ఘన సన్మానం**

**హనుమకొండ ఆగస్టు 4(జనసముద్రం)**

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన పుస్తకాలను అందుబాటులోకి తీసుకువచ్చి విద్యాప్రగతికి విశేష కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ, తెలుగు అకాడమీ సంచాలకులు, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ పేర్కొన్నారు.వరంగల్ జానపద గిరిజన విజ్ఞానపీఠం, వరంగల్ మిత్రమండలి ఆధ్వర్యంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తెలంగాణ రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ, సంచాలకులు ఆచార్య భట్టు రమేష్‌లకు ఘన సన్మానం, ఆత్మీయ అభినందన సభ మంగళవారం హంటర్ రోడ్డులోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠంలో నిర్వహించారు.పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్ర శర్మ, కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు బన్న అయిలయ్య, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ రాజ్ మహ్మద్, బ్రాహ్మణ సేవా సమితి నాయకులు జీవీఎస్ శ్రీనివాసాచారి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆచార్య భట్టు రమేష్ మాట్లాడుతూ జానపద గిరిజన విజ్ఞానపీఠంలో జరిగిన పరిశోధనలు అమూల్యమైనవని, వాటిని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు, పరిశోధకుల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన ప్రచురణలను అందించేందుకు తెలుగు అకాడమీ కృషి చేస్తుందని తెలిపారు.గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ విద్యార్థులు, పరిశోధకులకు ఆధునిక అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించాలని సూచించారు. బన్న అయిలయ్య మాట్లాడుతూ తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి పరిరక్షణకు అకాడమీ మరింత చొరవ చూపాలని కోరారు. డాక్టర్ రాజ్ మహ్మద్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రత్యేక పాఠ్యపుస్తకాలను రూపొందించాలని సూచించారు.కార్యక్రమంలో జానపద గిరిజన విజ్ఞానపీఠం సిబ్బంది, సాహితీవేత్తలు, జానపద కళాకారులు, పరిశోధక విద్యార్థులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని తెలుగు అకాడమీ నూతన చైర్మన్, సంచాలకులకు శుభాకాంక్షలు తెలిపారు.అవసరమైతే దీనికి పత్రికా శైలిలో చిన్న వార్త లేదా ప్రధాన శీర్షికలు కూడా సిద్ధం చేస్తాను.

# మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

**జన సముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా: ఆగస్టు 4**




నేరాల నియంత్రణ, విజిబుల్ పోలీసింగ్, రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రత్యేక దృష్టి పెట్టా
జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు ఈరోజు మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు.అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవల పై ఎస్పీ గారు ప్రత్యేకంగా ఆరా తీశారు.
ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ ..... ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. ప్రజలకు భద్రతాభావం కల్పించడంలో విజిబుల్ పోలీసింగ్ కీలక పాత్ర పోషిస్తుందని కావున సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు.నేరాలను ముందుగానే అరికట్టే విధంగా ఇంటెలిజెన్స్ సేకరణ, బీట్ వ్యవస్థ, రాత్రి గస్తీ, వాహన తనిఖీలు, అనుమానిత వ్యక్తులపై నిఘా, సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, జైలు నుంచి విడుదలైన నేరస్థుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేయాలని, గంజాయి, డ్రగ్స్, నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగించాలని తెలిపారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ, కేవైసీ, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ల వాహనాల వినియోగం, మోడిఫైడ్ సైలెన్సర్ల పై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని తెలిపారు.ఎస్పి గారి వెంట డిఎస్పి రాములు ,ఎస్.ఐ కిరణ్ కుమార్,రాజు నాయక్ మరియు సిబ్బంది ఉన్నారు.

# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి,





**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 4, 2026:**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్, సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులు, రీ–సర్వే పనులు తదితర కార్యక్రమాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం తాండూర్ మండలంలోని కార్తికేయ ఇండస్ట్రీస్ రైస్‌మిల్లును రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి పరిశీలించి సీఎంఆర్ బకాయిల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ పెండింగ్ సీఎంఆర్‌ను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పూర్తి చేయాలని మిల్లర్ లను ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ (ఎస్ఎల్ఆర్) ఎ.డి.తో కలిసి తాండూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పెండింగ్ సాదా బైనామా, భూ భారతి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. సాదా బైనామా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను రికార్డులను అనుసరించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. రాంపూర్ గ్రామంలో జరుగుతున్న రీ–సర్వే పనుల పురోగతిని తెలుసుకుని, త్వరగా రాంపూర్ రీ–సర్వే ప్రక్రియను పూర్తిచేసి మరో 5 గ్రామాలలో అదనంగా రీ–సర్వే పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న వివిధ ధ్రువపత్రాల దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి త్వరితగతిన జారీ చేయాలని, అన్ని పెండింగ్ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.బెల్లంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సాదాబైనామా, భూ భారతి దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్ ధ్రువపత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని రెవెన్యూ సంబంధిత పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.నస్పూర్ తహసీల్దార్ తో కలిసి నస్పూర్ మండలంలోని తీగల్‌పహాడ్ ఎంఎల్ఎస్ గోదాంను సందర్శించి ఐసీడీఎస్ కేంద్రాలు, పాఠశాలలకు నిత్యావసర సరుకుల సరఫరా పురోగతిని సమీక్షించారు. సంబంధిత డీలర్‌కు ఈ–కేవైసీ ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. స్టేజ్–2 కాంట్రాక్టర్‌కు సరిపడా వాహనాలను అందుబాటులో ఉంచి, ఐసీడీఎస్ కేంద్రాలు, పాఠశాలలకు సరుకులు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు ఒక న్యాయం ఆదివాసి గిరిజనులకు ఒక న్యాయమా

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కండ్లే శ్రావణ్ కుమార్**




ఆగస్టు 4 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఇంధన్ పెల్లి గ్రామంలోని నాయకపోడ్ గూడెంకు చెందిన ఆరుగురు రెండవ తారీకు రోజున వాగులోకి చేపలకు వెళ్లిన ఆదివాసి గిరిజనులకు ఒక న్యాయమా అటవీశాఖ అధికారులకు ఒక న్యాయమా అని ఆయా గిరిజన సంఘాల నాయకులు అధికారులను నిలదీస్తున్నారు ఎన్నో సంవత్సరాలుగా అడవిలో జీవిస్తున్న ఆదివాసి గిరిజనులు తరతరాలుగా వాగులలో చేపలు పట్టుకొని తినేవారని అంతేకాకుండా తునికాకు సేకరణ చేసి వెదురు బొంగులతో తడకలు అల్లుకొని పొట్ట గడుపుకునేదని అప్పుడు లేని పులులు ఇప్పుడు ఎక్కడి నుండి వచ్చినాయని కవ్వాలా టైగర్ రిజర్వ్ అని కొత్త కొత్త చట్టాలను తీసుకొచ్చి అడవులలో జీవిస్తున్న ఆదివాసులను అటవిశాఖ అధికారులు గత తొమ్మిది పది సంవత్సరాలుగా ఆదివాసులను పీడిస్తున్నారని కనీసం పశువులకు అడవికి వెళ్ళిన వారికి ఇష్టం వచ్చినట్టు అటవీశాఖ అధికారులు తిట్టడమే కాకుండా అమాయక గిరిజనులను ఇష్టం వచ్చినట్టు కొట్టి గాయపరుస్తున్నారని ఆడవారిని సైతం చేపలకు పోతే బెదిరింపులకు గురి చేస్తూ తీసుకువచ్చి గతంలో రేంజ్ లో కూర్చోపెట్టిన సంఘటనలు చాలా ఉన్నాయని మరి ఇదిలా ఉంటే అటవీ శాఖ అధికారులు అడవిలో వారికి ఇష్టం వచ్చినట్లు పార్టీలు చేసుకోవడం వైన్ మందు బాటిల్ లను ప్లాస్టిక్ వస్తువులను ప్లాస్టిక్ ఇస్తారులను అడవిలో పడేసి అటవీలో ఉండే మూగజీవాలకు ముప్పు కలిగే విధంగా అటవీశాఖ అధికారులు చేస్తే తప్పేమీ లేదు కానీ అడవిలో బతికే గిరిజనులు చేపలు పట్టుకునేందుకు వెళితే తప్పెక్కడ నుండి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనుండి అయినా అటవీశాఖ అధికారులు ఆదివాసి గ్రామాలలో నివసించే వారందరితోని కలిసిమెలిసి నడుచుకోవాలని ఇలాంటి చర్యలు మరోసారి జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వెంటనే అటవీశాఖ పై ఉన్నత అధికారులు స్పందించి ఇంధన్ పెల్లి అటవీశాఖ రేంజి అధికారి క్ష్మీనారాయణ మరియు అతనితో ఉన్న సిబ్బంది అందరిని సస్పెండ్ చేయాలని ఒకవేళ సస్పెండ్ చేయకపోతే ఉమ్మడి నాలుగు జిల్లాల కలెక్టరేట్లను ముట్టడిస్తామని అన్నారు మరోసారి ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని అదేవిధంగా గాయాలపాలైన గిరిజన బిడ్డలకు ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర మరియు జిల్లా మండల ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు అధికారులను కోరారు

# నిరాధార ఆరోపణలు చేస్తే తాట తీస్తాం: సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.

**•రేగా కాంతారావుపై నమోదైన కేసుపై బీఆర్ఎస్ సమాధానం చెప్పాలి.**

**•మహిళలకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుంది.**

**•రాజకీయ బెదిరింపులకు కాంగ్రెస్ భయపడదు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 4 (జనసముద్రం న్యూస్):**



కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన అంశంపై సమాధానం చెప్పాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేయడం బీఆర్ఎస్ దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.15 రోజుల క్రితం ప్రెస్‌నోట్ ఇచ్చామని చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు తమ ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు. నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ రాజకీయంగానూ, చట్టపరంగానూ గట్టి సమాధానం ఇస్తుందని హెచ్చరించారు.బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రజలకు పూర్తి అవగాహన ఉందని, అందుకే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును భారీ మెజారిటీతో గెలిపించారని పేర్కొన్నారు. మహిళకు అన్యాయం జరిగిందనే ఆరోపణలపై న్యాయం కోసం నిలబడటం కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని, మాజీ ఎమ్మెల్యేపై నమోదైన కేసుపై బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎర్ర సురేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగబండి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పోలేబోయిన తిరుపతయ్య, కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత, తాటిగూడెం ఉపసర్పంచ్ గాంధర్ల రామనాథం, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేటలో బ్లాక్ మనీ మోసం బాగోతం బయటపెట్టిన పోలీసులు రూ 13 లక్షలు వసూలు చేసిన నిందితుడు అరెస్టు

**జన సముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం,**




జిల్లా అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లాక్ మనీ పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ప్రతిపాటి ప్రేమ్ చందు అనే నిందితుడిని అశ్వరావుపేట పోలీసులు అరెస్టు చేశారు. బ్లాక్ పేపర్లను ప్రత్యేక రసాయన ద్రావణంలో ముంచితే రూ.500 నోట్లుగా మారుతాయని నమ్మించి అశ్వరావుపేటకు చెందిన మధుబాబు నుండి ముందుగా రు.11 లక్షలు అనంతరం రసాయనాల కొనుగోలు పేరుతో మరో రెండు రు. 2లక్షలు తీసుకుని మొత్తం రూ. 13 లక్షల మోసం చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి వర్ధనుండి మోసానికి ఉపయోగించిన రూ. 500 నోట్ల పరిమాణంలో కట్ చేసిన 20,000 బ్లాకు పేపర్లు (20 కట్టలు) బ్లాక్ పేపర్లను నోట్లుగా మారుస్తానని చెప్పేందుకు ఉపయోగించిన రెండు రసాయన ద్రావణాల సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వెల్లడించారు. నిందితుడిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్న వస్తువులను సీజ్ చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుడు గతంలో కూడా నకిలీ కరెన్సీ మోటార్ సైకిల్ దొంగతనం వశీట్టి కేసుల్లో బాచుపల్లి రామచంద్రాపురం మరియు కూకట్పల్లి పోలీస్ స్టేషన్ లో ఉండి జైలుకు వెళ్లి వచ్చినట్లు విచారణ తెలిసింది. డి.ఎస్.పి సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ పి.నాగరాజు,ఎస్సైలు టి.యాయాతి రాజు, దేవ్ సింగ్, కానిస్టేబుల్స్ రాంబాబు, సత్యనారాయణ, నరేష్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ అశ్వరావుపేట ఎమ్మెల్యే జారేకు విశేష స్పందన




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై నేరుగా ఎమ్మెల్యే దృష్టికి పరిష్కరించే లక్ష్యంతో ఝుఎ 2 న్యూస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ అశ్వరావుపేట ఎమ్మెల్యే కార్యక్రమానికి విశేష స్పందన లభించింది 180 కాల్స్ రాగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ 40 కాల్స్ లిఫ్ట్ చేసి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల ఎదుర్కొంటున్న పలు సమస్యలపై స్పందిస్తూ సమస్యలను విన్న వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.

# శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ పునర్నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

- ఆలయ ప్రాచీనతకు భంగం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి
- భక్తులకు మెరుగైన దర్శన, మౌలిక వసతులు కల్పించేలా పనులు వేగవంతం చేయాలి





**జనసముద్రం న్యూస్ ఆగస్టు 4 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో చేపడుతున్న పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలసి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.
ముందుగా జిల్లా కలెక్టర్ ఉత్తర ద్వార దర్శనం వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించిన డ్రాయింగ్స్‌ను పరిశీలిస్తూ నిర్మాణాల రూపకల్పన, పనుల నాణ్యత, అమలు తీరు, పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తర ద్వార దర్శనం నిర్మాణ పనులను ముక్కోటి ఏకాదశి నాటికి తప్పనిసరిగా పూర్తిచేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బంది, యంత్రాలను వినియోగించి పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు.
అనంతరం తూర్పు వైపు నుంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణ మార్గంలో పర్యటిస్తూ తూర్పు, దక్షిణ, పడమర వైపులా కొనసాగుతున్న పునర్నిర్మాణ, అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రతి నిర్మాణానికి సంబంధించిన డ్రాయింగ్స్‌ను పరిశీలిస్తూ అధికారులు, ఇంజినీర్లను పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాల రూపకల్పనలో ఆలయ ప్రాచీనతకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతి పనిని ప్రణాళికాబద్ధంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.
ఆలయం నుంచి గోదావరి ఘాట్ వరకు ఉన్న మార్గాన్ని జిల్లా కలెక్టర్ కాలినడకన పరిశీలించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు ఈ మార్గంలో రాకపోకలు సాగించే నేపథ్యంలో రోడ్డు విస్తరణ, పాదచారుల మార్గాలు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యం, విద్యుత్ వెలుగులు, భద్రతా ఏర్పాట్లు, సూచిక బోర్డులు, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయం నుంచి ఘాట్ వరకు రోడ్డు విస్తరణ పనులను పుష్కరాల నాటికి పూర్తిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.
అనంతరం చిత్రకూట మండపం వద్ద కొనసాగుతున్న తొలగింపు పనులను పరిశీలించారు. మండపంలోని పురాతన రాతి స్తంభాలు, శిల్ప సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా శాస్త్రీయ పద్ధతిలో అత్యంత జాగ్రత్తగా తొలగింపు ప్రక్రియ చేపడుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రాతి స్తంభాలను గుర్తింపు సంఖ్యలతో నమోదు చేసి నిపుణుల పర్యవేక్షణలో భద్రపరుస్తున్నట్లు తెలిపారు. ఈ తొలగింపు ప్రక్రియను మూడు రోజుల్లో పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు. పురాతన వారసత్వ సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రతి పనిని అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.
అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, జిల్లా కలెక్టర్ శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ , భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకు ఈ ఏడాది మార్చి నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగినట్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ѕ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ పర్యటన చేపట్టినట్లు తెలిపారు .

వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి ఆలయ అభివృద్ధి పనులను పూర్తిచేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందన్నారు. అన్ని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అవసరమైన పరిపాలనా, సాంకేతిక, ఆర్థిక చర్యలను సమన్వయంతో అమలు చేస్తున్నామని తెలిపారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా మరింత వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.
ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రోడ్లు ѕ భవనాల శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాచీనత, ఆధ్యాత్మిక విశిష్టతకు భంగం కలగకుండా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. భక్తులకు మెరుగైన దర్శన సౌకర్యాలు, విశాలమైన రాకపోకల మార్గాలు, ఆధునిక మౌలిక వసతులు కల్పించి గోదావరి పుష్కరాల నాటికి అన్ని ప్రధాన పనులను పూర్తిచేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు.
ఈ పర్యటనలో భద్రాచలం తాసిల్దార్ రవికుమార్, పంచాయతీ ఈవో, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నాగేశ్వరరావు,దేవాదాయ శాఖ అధికారులు, రోడ్లు ѕ భవనాల శాఖ ఇంజినీర్లు, సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆగస్టు 8న చలో హైదరాబాద్ మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయండి

**జనసముద్రం న్యూస్ కానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కండ్లే శ్రావణ్ కుమార్**



ఆగస్టు 4 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని నిర్వహించిన ఎమ్మార్పీ ఎస్ కార్యక్రమానికి హాజరైన డా. కొమ్ము శేఖర్ మాదిగ ఎంఎస్ఎఫ్ ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల ఇంచార్జి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నూతన కమిటీల నిర్మాణం మరియు సెప్టెంబర్ 8న హైదరాబాదులో ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభ విజయవంతానికై ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లేపల్లి సుగుణాకర్ మాదిగ సంగం ఆధ్వర్యంలో జన్నారం మండలకేంద్రంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి. డాక్టర్ కొమ్ము శేఖర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాటంచేసి సాధించుకున్నాం సాధించుకున్న వర్గీకరణ ఫలాలను జాతికి అందించాల్సిన బాధ్యత మనదేనని ఎం ఎస్ ఎఫ్ ఎం ఆర్ పి ఎస్ సమాజంలోని అన్ని వర్గాల కోసం పోరాటం చేసిన చరిత్ర ఉంది భవిష్యత్తులో మనం విద్యారంగ సమస్యలపై సాంఘిక సంక్షేమ హాస్టల్ సమస్యలపై పోరాటం చేయాలన్నారు ఇందుకోసం ఉమ్మడి జిల్లాలోని అన్ని కళాశాలలో నూతన కమిటీలు వేసి ఉద్యమాన్ని బలోపేతం చేసి మరో పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు అలాగే సెప్టెంబర్ 8న హైదరాబాదులో జరిగే మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభ విజయవంతం చేయడం కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహాసభను అతిత్వరలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ఆ సభను విజయవంతం చేయడం కోసం నిరంతరం శ్రమించాలని కార్యకర్తలకు సూచించడం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాదిగ విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు పసుల శ్రీకాంత్ మాదిగ చిప్పకుర్తి సతీష్ మాదిగ చెన్నూరి విష్ణు మాదిగ గాడేకర్ మహేశ్వర్ మాదిగ,చిప్పకుర్తి ఫ్రాన్సిస్ మాదిగ బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు ఎర్నాల గంగన్న మరియు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయండి: ఎమ్మెల్సీ అభ్యర్థి జోసఫ్ సుధీర్ బాబు విజ్ఞప్తి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, ఆగస్టు 04;**



సరైన ఉపాధ్యాయ ఎంఎల్సీలు శాసన మండలిలో లేనందున ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్నాయని, అందువల్ల మండలిలో ఉపాధ్యాయ గొంతు వినిపించిందానికే పోటీకి దిగుతున్నట్టు సుధీర్ బాబు అన్నారు . మంగళవారం మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాయ్స్, గర్ల్స్ హైస్కూల్ లలో పర్యటించి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి సమస్యలను తెలుసుకొని చర్చించారు. ఈసందర్భంగా సుధీర్ సుధీర్ బాబు మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రయోగశాలగా మార్చి నూతన విధానాలు అని విద్యారంగాన్ని గందరగోళానికి గురి చేస్తున్నారని, మేధావులు, ఉపాధ్యాయ నాయకులతో చర్చించకుండా, విధానాలు ప్రకటించడం వల్ల విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరం అవుతున్నారని, తద్వారా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల వైపు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గందరగోళం తగ్గిస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చాక ఇంకా యాప్ ల గోల ఎక్కువ చేశారని, ఉపాధ్యాయులు బోధనకు దూరం చేస్తున్నారని అన్నారు. దేశంలో ఏ ఉత్తర్వులైన అమలు తేది నుండే, విధి విధానాలు అమలు జరుగుతాయని, కానీ టి ఈ టి విషయంలో అలా కాకుండా అంతక ముందు నుండి ఉద్యోగాలలో చేరిన ఉపాధ్యాయులు కూడా తప్పనిసరిగా టి ఈ టి పాస్ కావాలని, సీనియర్ ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేస్తున్నారని ఆగ్రహం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంగాధర బాబు, మాచర్ల ఏరియా కార్యదర్శి రాజశేఖర్, మాచర్ల కార్యదర్శి నాగరాజు, సీనియర్ నాయకులు ఎక్స్ మాస్ జాన్, గోవిందరావు, నరసింహారావు, భాస్కర బాబు, విల్సన్, కృష్ణ నాయక్, సిలార్ అహమ్మద్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగష్టు 8 మన్యం బంద్ కు మాకు సంబంధం లేదు:ఆదివాసీ జెఏసి

**జిల్లా ఇంచార్జి జనసముద్రం తేది ఆగస్టు 4**



అల్లూరి జిల్లా పాడేరు
మన్యం బంద్ కు మాకు సంబంధం లేదని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, మండల కన్వీనర్ కొర్ర బలరాం, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు లకే రామచంద్రుడు, సోషల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రీమెల పాలు, నీలకంఠం తెలిపారు.వివరాల్లోకి వెళితే ఆగష్టు 7 వ తారీకునా పాడేరులో ఆదివాసీ అరణ్య గర్జన మహాసభ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నిర్ణయం తీసుకోగా సిపిఎం పార్టీకి చెందిన నాయకులు ఆగష్టు 8 తారీకునా బంద్ అని ప్రకటన చేయడం విడ్డురంగా ఉందని,ఆదివాసీలు ఆదివాసీల మధ్యన పోరాటం జరుగుతుందని ఇది మంచి పద్ధతి కాదని, సిపిఎం నాయకుల తప్పుడు నిర్ణయాల కారణంగా ఇలా జరుగుతుందని వారు అన్నారు. 8వ తారీకు బంద్ ని ఉద్దేశించి జికె వీధి పోలీస్ స్టేషన్ లో చింతపల్లి డిఎస్పీ తిరుపతిరావుతో ఆదివాసీ సంఘ నాయకుల ప్రత్యేక సమావేశం కాగా, 8 వ తారీకు బంద్ కు మాకు ఎటువంటి సంబంధం లేదని,7వ తారీకునా ఆదివాసీ అరణ్య గర్జన సమావేశం జరుగుతుందని,సమావేశం జరపడానికి గల కారణాలు వివరిస్తూ ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ హక్కులు, చట్టాలు పైనా ఆదివాసీలకు అవగాహనా కల్పించాలనే లక్ష్యంతో భారీ బహిరంగ సమావేశం ఏర్పాటు చేసామని, ప్రభుత్వం జిఓ నెంబర్ 3 స్థానంలో చట్టం ఇవ్వాలని, 1/70 చట్టం కేసులో ఆంధ్ర, తెలంగాణా ప్రభుత్వాలు ఇంప్లీడ్ అవ్వాలనేదే మా డిమాండ్ అని, మా డిమాండ్ లను పరిష్కారం చూపితే మాకు ఎటువంటి అభ్యంతరం లేదని వారు స్పష్టం చేసారు. 8వ తారీకునా కమ్యూనిస్ట్ పార్టీ తలపెట్టిన బంద్ కు మాకు సంబంధం లేదని, మేం మాత్రం 7వ తారీకునా ఆదివాసీ అరణ్య గర్జన మహా సభను జరుపుతామని, అలాగే ఆగష్టు 9 తారీకునా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుతామని వారు స్పష్టంగా తెలిపారు.కమ్యూనిస్ట్ ల కహానీలు నమ్మి ఆదివాసీలు మోస పోవద్దని, కమ్యూనిస్ట్ ల అసలు రంగు త్వరలో బయట పెడతామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జికె వీధి సిఐ సుధాకర్, ఎస్ఐ సురేష్, సిపిఎం నాయకులు అంపుంగి బుజ్జి బాబు, కొర్ర బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్ మున్సిపాలిటీ బీజేపీ ఉపాధ్యక్షుడిగా జంతుక శివ ఎన్నిక

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



ఆమనగల్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ బీజేపీ ఉపాధ్యక్షుడిగా జంతుక శివ నాటు ఎన్నిక కావడం పట్ల పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా జంతుక శివ (నాటు) మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి పార్టీ ఉపాధ్యక్ష బాధ్యతలను అప్పగించిన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి. హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ నియామకానికి సహకరించిన పార్టీ ముఖ్య నాయకులకు, సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కండే హరిప్రసాద్. చుక్క అలాజీ గౌడ్.తదితరులు పాల్గోన్నారు

# 30% శాతానికి పార్సెల్ వేలం వేయబడును

## రాణిగంజ్ డిపో నందు కార్గో పార్సిల్ సర్వీస్

**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 4 ఆగస్టు**



లో అన్ క్లైమ్ పార్సిల్ వాటి గడువు అప్ టు డేట్ 01.01.2026 నుండి 31.05.2026 తీసుకెళ్లని పార్సలను వేలం పాట ద్వారా వేలం వేయాలని రాణిగంజ్ డిపో మేనేజర్ రవీందర్ గారు ఒక ప్రకటనలో తెలియజేయడం అయినది తేదీ 6-07-2026 గురువారం నాడు మధ్యాహ్నం 14:00 నుండి సాయంత్రం17:00 రాణిగంజ్ డిపో ఆవరణలో వేలంపాట నిర్వహించడం జరుగుతుంది వేలంపాటలో కొన్ని వస్తువుల వివరాలు ఎలక్ట్రికల్, జర్నల్, ఆటోమొబైల్, మొదలగు వస్తువులు ఉన్నట్లు పేర్కొన్నారు కనుక ఆసక్తి ఉన్నవారు ఈ వేలంపాటలో పాల్గొని కోరడం జరిగినది
డిపో మేనేజర్.

# తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి తల్లి గుర్తించాలి

## కౌన్సిలర్ పాపిశెట్టి రాము

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



అమనగల్ మున్సిపాలిటీ 5వ వార్డు అంగన్వాడి కేంద్రంలో ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ పాపిశెట్టి రాము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తల్లి శిశువుకు తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే అందించాలని, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచుతాయని అన్నారు. తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సంధ్య, విమల తల్లులకు పోషకాహారం, శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనుష శ్రీశైలం, రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, భుజంగం, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. తల్లులు, గర్భిణీలు, బాలింతలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జరిగే జైల్ భరోను జయప్రదం చేయండి.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగష్టు 04,**

## సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు



ఎర్రుపాలెం మండలం బనిగశీడ్లపాడు పీహెచ్సీ నందు సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ కుమార్ గారికి ఆశ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. సిఐటియు మండల కో కన్వీనర్ దూదిగం బసవయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఈ దేశంలో ఉన్న కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కోడులుగా విభజిస్తూ కార్మిక హక్కులను కలరాస్తున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10వ తారీఖున జరిగే జైల్ భరో దేశవ్యాప్త నిరసనకు కార్మికులంతా ఐక్యంగా కదిలి నిరసన కార్యక్రమాల్లో పాల్గొనలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు, సౌకర్యాలపై ఉద్యోగ భద్రత దాడి చేస్తూ 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను బానిసల వలె పని చేయించడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో నంద్రు సుధారాణి,సంధ్య రాణి, వెంకట రమణ, ఏసుమణీ విజయ లక్ష్మీ, సుజాత నాగమణి, వై నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల నియోజక వర్గ సమీక్షా సమావేశం:

**•ప్రాజెక్ట్ లక్ష్యాల సాధనకు కార్యాచరణలో వేగం కావాలి --- ఝాన్సీ రాణి**

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 04**

మండలంలో నిర్వహించిన నియోజక వర్గ స్థాయి ప్రాజెక్ట్ సమీక్షా సమావేశంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఝాన్సీరాణి ప్రాజెక్ట్ కార్యక్రమాల పురోగతి, అభివృద్ధి చర్యలపై స్పష్టతనిస్తూ సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అజీవిక, లోకోస్, అసెట్ టాగింగ్, జీవనోపాధి కార్యక్రమాలు, మొబైల్ బుక్ కీపింగ్, స్త్రీ నిధి, ఉన్నతి, ఎఫ్ బి ఓ , ఐ ఎఫ్ సి , సి హెచ్ సి , ఆడిట్ మరియు వుమెన్ లెడ్, వంటి ప్రధాన అంశాల గురించి సమగ్రంగా చర్చ జరిగింది.

ఝాన్సీరాణి తెలిపారు --- ప్రభుత్వం మరియు ప్రాజెక్ట్ ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించడానికి సంబంధిత సిబ్బంది తక్షణం, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సి ఉందని. ప్రతి కార్యక్రమానికి సంబంధించి ప్రగతి నివేదికలు, సమస్యల పరిష్కారం మరియు సూచించిన గడువు లోపు పనులు పూర్తి చేయడంతో సముచిత ఫలితాల సాధించవచ్చు.

సమావేశంలో అదిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజా ప్రతాప్ , స్త్రీ నిధి ఏజీఏం నరసింహారావు , యాంకర్ పర్సన్లుగా వాసు బాబు , శ్రీనివాసుల రెడ్డి ,




శేషగిరిరావు , హెచ్ డి వీరాంజనేయులు పాల్గొన్నారు. బ్యాంక్ లింకేజి అధికారి హనుమంతరావు , జిల్లా ఎల్ సి నాగూర్ , అలాగే క్లస్టర్ లోని ఏపీఎంలు, క్లస్టర్ ఎల్ సి, సి సి, స్త్రీ నిధి మేనేజర్ లు, అకౌంటెంట్స్ తదితరులు వర్గాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

ప్రతినిధులు ప్రతి విభాగం యొక్క ప్రస్తుత స్థితిపై వివరాలు వివరించారు --- అసెట్ టాగింగ్ కార్యాచరణను వేగవంతం చేయడం, మొబైల్ బుక్ కీపింగ్ ద్వారా ఫైనాన్షియల్ ట్రాన్స్పరన్సీ పెంచడం, ఎఫ్ పి ఓ ల అభివృద్ధికి అవసరమైన మార్కెట్ కనెక్షన్లు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని సభ్యులందరూ గుర్తించారు. స్త్రీ నిధి, ఉన్నతి మరియు వుమెన్ లెడ్ కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనను మించకోవాలని, శిక్షణార్థి ఎమ్పవర్‌మెంట్ కార్యక్రమాలను విస్తరించాలని సూచనలు ఇవ్వబడ్డాయి.

సమావేశం ముగింపులో ప్రాజెక్ట్ నిర్వాహకులు, క్లస్టర్ అధికారులు మరియు బ్యాంకు ప్రతినిధులలో కార్యాచరణలపై సమన్వయాన్ని పెంచేలా, ప్రతి కార్యక్రమానికి నిర్ధారిత టైమ్‌లైన్ మరియు బాధ్యతారాహిత్యాన్ని అమలు చేయాలని నిర్ణయించుకున్నారు. తద్వారా జిల్లా లక్ష్యాలను సాధించడం, ప్రయోజనార్థులకు సేవలు సమయానికి చేరవేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

సమావేశానికి సంబంధించి అంచనాకు తగిన విధంగా కొనసాగింపు మీటింగ్స్ నిర్వహించి సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక తక్షణ చర్యలపై కూడా ఆద్యమిక చర్చలు జరపబడ్డాయని అధికారులు తెలిపారు.

# ఎమ్. నాగులపల్లిలో ఉత్సాహంగా 'ఇంటింటికి తెలుగుదేశం' డోర్ టు డోర్ కార్యక్రమం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 4 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

తెలుగుదేశం పార్టీ ఆదేశాలు గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు మార్గదర్శకత్వంలో, ద్వారకాతిరుమల మండలం ఎమ్. నాగులపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా 'డోర్ టు డోర్' ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్ల కాలంలో అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకుని, త్వరలోనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. ఆయనతో పాటు గోపాలపురం



నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరు సహృదయ , గ్రామ పార్టీ అధ్యక్షులు తూంపాటి సుధీర్ , నాదెళ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు మురళి , ధర్మరాజు , వీర్రాజు , రాంపండు , చంటి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ద్వారకాతిరుమలలో టీడీపీ ఇంటింటి ప్రచారం..

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 4 ద్వారకతిరుమల ప్రతినిధి.**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ద్వారకాతిరుమలలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' (డోర్ టు డోర్) కార్యక్రమం మంగళవారం అత్యంత ఘనంగా సాగింది. గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ దిశానిర్దేశం మేరకు... గ్రామ పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పాలనలో



అందుతున్న ఫలాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్థానిక ప్రజల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉంటూ కృషి చేస్తామని నాయకులు ప్రజలకు భరోసా కల్పించారు. స్థానిక కార్యకర్తలు మరియు నాయకులు ఉత్సాహంగా పాలుపంచుకున్న ఈ కార్యక్రమంలో ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

# విద్యార్థుల్లో అకాడమిక్ విలువలు పెంచాలి

**మహబూబాబాద్ జిల్లా**

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి గంగారం మండలం ఆగస్టు 4**

మంగళవారం విద్యార్థులు అకాడమిక్ విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని పాఠ్యాంశాలలోని విషయాలను దయనందిన జీవితంలో వినియోగించాలని జి ఈ సి ఓ యద్దనపూడి గాయత్రి అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని గంగారం కేజీబీవీ పాఠశాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పాఠశాలలో వార్షిక ప్రణాళికలు పీరియడ్ ప్రణాళికలు బేస్ లైన్ టెస్టులు ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు సమయానికి విద్యార్థులకు పూర్తిచేసి రికార్డు నిర్వహిస్తూ తిరిగి విద్యార్థులకు



తెలియజేసి వారు ఏ అంశాలలో వెనుకబడి ఉన్నారో వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాలలోని ఆరవ తరగతి విద్యార్థులకు చెలిమి కార్యక్రమ అమలు ఖాన్ అకాడమీ ఫిజిక్స్ వాలా మరియు ఇతర కార్యక్రమాలను రోజువారీగా అప్డేట్ చేస్తూ ఉండాలని ఐ ఎఫ్ బి ప్యానల్స్ వినియోగిస్తూ ఎఫెక్టివ్ విద్యను విద్యార్థులకు బోధించాలని ఆమె సూచించారు. గంగారం ఎంఈఓ విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు పలు సబ్జెక్టుల్లో మంచి ఫలితాలని అందిస్తున్నారని ఇంకా ఐఎఫ్ బి ప్యానెల్ నీ ఉపయోగించి ప్రత్యక్ష పద్ధతిలో విద్యార్థులకు విషయాలను వివరించాలని సూచించారు అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు అందించారు. వర్షాకాలంలో హాస్టల్ వాతావరణం పరిశుభ్రంగా ఉండాలని పిల్లలకు వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే అందించాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల ఎస్ ఓ వి సుజాత సిఆర్టి లు తెలుగు పద్మ పిజిఆర్టీలు పాల్గొన్నారు.

# హిందూపురం వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు ప్రజా వేదికలో ఫిర్యాదు

**జనసముద్రం న్యూస్ అమడగూరు 04/08/2026**

అమడగూరు మండలంలోని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల నాయకులు యనమల గంగులప్ప ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎరుకల సంఘం వ్యవస్థాపకులు గంగులప్ప తుపాకుల ఆదినారాయణ వెంకటేష్ ఉపాధ్యక్షులు పేట సురేష్ గౌరవ సలహాదారులు రామాంజనేయులు యనమల సరస్వతి అందరి ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపకులు అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ మాదిగ హిందూపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన వారికి న్యాయం చేయాలని చికిత్స పొందుతున్న వారి బంధువులు హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ అక్కడికి చేరుకున్న సిఐ రాజగోపాల్ నాయుడు దృష్టికి పై తెలుపును సమస్యలు తీసుకెళ్లి న్యాయం చేయాలని తెలియజేశారు ఈ విషయం పైన దురుసుగా ప్రవర్తించిన హిందూపురం వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు కులం దూషించి వ్రాయలేని విధంగా దూషించి బూట్ కాలుతోతన్నాడు ఇలాంటి సీఐ పైన విచారించి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలు ఫిర్యాదు చేసిన దండోర నాయకులు ప్రజాసంఘాలు ఆమడగూరుమండల కేంద్రంలోనిపురవీధుల గుండా హిందూపురం సిఐ రాజగోపాల్ నాయుడు దూషించి బూట్ కాలుతోతన్నిన సిఐ రాజగోపాల్ నాయుడు పై చట్టపరమైన




చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని బాధ్యతగల ఒక సీఐ పదవులు ఉండి దూషించడం బూట్ కాళ్లతో హైకోర్టు లాయర్ శివరామకృష్ణ మాదిగలపై కులం పేరుతో దూషించి చట్టపరమైన చర్యలు తీసుకుని నినాదాలు చేశారు అనంతరం అమడగూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందిని రెవెన్యూ సిబ్బంది అధికారులకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని పలువురు వ్యక్తులు కొనియాడారు ఈ కార్యక్రమంలోఇర్ల రమణ మస్తాన్ ఎమ్మార్పీఎస్మహిళా మండల కుంటపల్లి అంజనమ్మ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ద్వారకాతిరుమల మండలం ఎం. నాగులపల్లిలో సన్నబియ్యం అమ్మకాలు ప్రారంభం.

**•మార్కెట్ కంటే రూ.10 తగ్గింపు ధరకు బియ్యం.**

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 4 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం తగ్గింపు ధరల విక్రయాల కార్యక్రమాన్ని ద్వారకాతిరుమల మండలం ఎం. నాగులపల్లి గ్రామంలో మంగళవారం ప్రారంభించారు. రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల టీడీపీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ స్థానిక ఎమ్మార్వో సుబ్బారావు తో కలిసి రాజమ్మ రైస్ ఇండస్ట్రీస్ వద్ద ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా లంకా సత్యనారాయణ మాట్లాడుతూ.. దళారుల ప్రమేయం లేకుండా ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యం అందుబాటులోకి తీసుకురావడమే ఈ పథకం ఉద్దేశమని తెలిపారు.

మార్కెట్‌లో స్టీమ్ బియ్యం రూ.62 ఉంటే, ఇక్కడ రూ.52కే రా బియ్యం రూ.58 ఉంటే, ఇక్కడ రూ.50 కే ఆధార్ ఆధారంగా ప్రతి వ్యక్తికి 10 కేజీల చొప్పున బియ్యం అందజేస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 130 రైతు బజార్లు, 500 రైస్ మిల్లుల్లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా బియ్యం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే అనేక కార్యక్రమాలు చేపడుతోందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు, గ్రామ టీడీపీ అధ్యక్షులు తూంపాటి సుధీర్, గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, గ్రామ నాయకులు మురళి, ధర్మరాజు, వీర్రాజు, త్రినాధరావు, చంటి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం కూటమికి రెండు కళ్ళు

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రామాపురం జనసముద్రం న్యూస్ ఆగస్టు 4**

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజక వర్గం రామాపురం మండలం చిట్లూరు గ్రామంలో నిర్వహించిన 'ఇంటింటికీ టీడీపీ -- రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి-- సంక్షేమం' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కూటమికి రెండు కళ్ళని పేర్కొన్నారు టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రతి ఇంటికి కూటమి సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలని తెలియజేశాడు ఇంటింటికీ వెళ్లిన మంత్రి , ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు





నాయకత్వంలో గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి బలమని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# శాసనసభ్యుని సానుభూతికి ప్రిన్సిపల్ అభివందనం;

**•పాఠశాల సమస్యలు త్వరిత పరిష్కారం అందించనున్నట్లు హామీ. సి హెచ్ వాణి రాణి ప్రిన్సిపల్**





విజయపురి సౌత్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నేడు స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి నీ క్యాంపు కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో పాఠశాలలో విద్యార్థుల సందర్భంలో ఏర్పడుతున్న వివిధ సమస్యలు, వసతుల అభివృద్ధి, భౌతిక మరియు శారీరక కార్యక్రమాల అవసరాల గురించి ప్రిన్సిపల్ వివరంగా నివేదిక ఇచ్చారు. శాసనసభ్యులు

జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆ సమస్యలను శ్రద్ధగా వినగా, అవి త్వరితగతిన పరిష్కారానికి సాధ్యమైన చర్యలు తీసుకుంటానని ప్రిన్సిపల్ కు హామీ ఇవ్వారు. సమావేశంలో ఇతర విద్యా మరియు స్థానిక విభాగాల అధికారుల సమావేశంలో పాల్గొనలేక పోయినా వారితో శాసనసభ్యులు సంబంధిత అధికారులతో వెంటనే సంబంధం పెట్టి అవసరమైన ఫండింగ్, మార్గదర్శకత్వం ఇవ్వమని సూచించినట్టు సమాచారం.

పాఠశాల సిబ్బంది మరియు స్థానిక జనులు ఈ హామీ పై సంతోషం వ్యక్తంచేశారు. త్వరలోనే పాఠశాలలో మెరుగైన వసతులు, పాఠ్య ప్రోగ్రామ్ మెరుగుదల కోసం జరిగిన ప్రక్రియ ప్రారంభమవుతుందని వ్యవస్థాపకులు భావిస్తున్నారు.

# దివ్యాంగులకు గుడ్ న్యూస్

**వాట్సాప్ ద్వారా సదరం సర్టిఫికెట్ల డౌన్‌లోడ్**

ఆంధ్రప్రదేశ్‌లో దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. దివ్యాంగులకు సదరం సేవలు మరింత చేరువ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌లో భాగంగా ఈ సేవలను అందించేందుకు చంద్రబాబు సర్కార్ అడుగులు వేసింది. ఈ మేరకు రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కీలక వివరాలను వెల్లడించింది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సదరం సర్టిఫికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించినట్లు ఆర్టీజీఎస్ పేర్కొంది. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009కు 'హాయ్' అని మెసేజ్ పంపాలని, అనంతరం సదరం సేవలను ఎంపిక చేసుకోవాలని సూచించింది. మనమిత్ర ద్వారా దివ్యాంగులు సదరం స్లాట్ బుక్ చేసుకోవచ్చని, అలాగే స్లాట్ లభ్యతను తెలుసుకోవచ్చని తెలిపింది.

# మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసిన జనసేన ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు.

**జన సముద్ర న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 4.**

జిల్లా ఇంచార్జ్ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పార్టీ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రత్యేక సమీక్ష సమావేశానికి హాజరైన నాదెండ్ల మనోహర్ ను ఏలూరులో కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతం, నియోజకవర్గ అభివృద్ధి తదితర అంశాలపై సువర్ణ రాజు ఆయనతో చర్చించారు.

అలాగే, ఇదే కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ కొటికలపూడి గోవిందరావును, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణను కూడా సువర్ణ రాజు బృందం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ వనమట్ల సత్య కిరణ్, గున్నంపల్లి సొసైటీ చైర్మన్ సుధాకర్, గుండుగొలనుకుంట సొసైటీ చైర్మన్ అద్దంకి సోమశేఖర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చిలుకూరి పని, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తరగల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బండి హనుమంతరెడ్డిని పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య.

**కుందుర్పి /కళ్యాణదుర్గం, ఆగస్టు 4 ( జన సముద్రం న్యూస్)**

ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్న వైసీపీ సీనియర్ నాయకుడు బోరంపల్లి బండి హనుమంతరెడ్డిని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మంగళవారం పరామర్శించారు. కళ్యాణదుర్గం పట్టణంలోని హనుమంతరెడ్డి నివాసానికి వెళ్లిన ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందించిన చికిత్స వివరాలు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. హనుమంతరెడ్డి త్వరగా పూర్తిస్థాయి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా



హనుమంతరెడ్డి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడిన తలారి రంగయ్య, ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వారాంతపు సంత ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:

## ఏఎంసి చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్.



నడిగూడెం :మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను మండల వ్యాప్తంగా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్,పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూమండలంలోని పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు వారాంతపు సంత ఎంతగానోఉపయోగపడుతుందని తెలిపారు మండల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను, మండలానికి ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.సర్పంచ్ దున్నా శ్రీనివాసు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన తాజా కూరగాయలను సరసమైన ధరలకు అందించాలని వ్యాపారస్తులను కోరారు. గ్రామ ప్రజల ఆకాంక్షల మేరకే గ్రామంలో సొంతం ఏర్పాటు చేశామని ప్రజలందరూఉపయోగించుకోవాలన్నారు గ్రామ ప్రజలందరికీ సహకారంతో పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు వార్డు సభ్యులు లింగయ్య మనిషా, విజయ నాగరాజ్, రామకృష్ణ, సరస్వతి రాము, సతీష్ కుమార్, శైలజ సతీష్, మహేందర్ ప్రసాద్ మాదవి గోపినాద్, మాజీ సర్పంచులు, నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, సత్యనారాయణ, సుధాకర్, మాజీ ఎంపిటిసి పందిరి వెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలల అక్రమాలపై విచారణ జరపాలి

## ఏ ఐ ఎస్ ఎఫ్ డిమాండ్



హైదరాబాద్ తర్వాత విద్యకు ప్రధాన కేంద్రంగా పేరొందిన హనుమకొండలో కొన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలలు నిబంధనలను ఉల్లంఘిస్తూ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమాలను అరికట్టాల్సిన సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నగరంలో ఒకే కళాశాలకు అనుమతి పొందిన యాజమాన్యాలు అదే అనుమతితో వివిధ ప్రాంతాల్లో మరిన్ని బ్రాంచ్‌లు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ బ్రాంచ్‌లకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు, కనీస మౌలిక సదుపాయాలు లేకుండానే తరగతులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారని విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి.

విద్యార్థులను ఆకర్షించేలా భారీ ప్రచారం, ఆకర్షణీయమైన బ్రోచర్లు విడుదల చేసి అడ్మిషన్లు చేపడుతున్న యాజమాన్యాలు, అనంతరం సరైన వసతులు లేని భవనాల్లో కళాశాలలు, హాస్టళు నిర్వహిస్తూ లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నాయని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో కార్పొరేట్ విద్య పేరుతో విద్యార్థులు, వారి కుటుంబాలపై అధిక ఆర్థిక భారం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అనుమతులు లేకుండా కళాశాలలు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై విద్యార్థి సంఘాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అక్రమంగా నడుస్తున్న కళాశాలలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ, హనుమకొండ జిల్లాలో అనుమతులు లేకుండా అనేక ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, అకాడమీలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఈ విషయమై విద్యార్థి సంఘాలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదని విమర్శించారు. వెంటనే స్వతంత్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రెడ్డివారి పల్లి గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన క్లస్టర్ ఇంచార్జ్ ప్రభాకర్ రెడ్డి.

**జనసముద్రం న్యూస్ అమడగూరు 04/08/2026**



మండల పరిధిలోని రెడ్డివారి పల్లి గ్రామం పంచాయతీ లోని బూత్ నెంబరు లో. భూ తులలో మంగళవారం నాడు డోర్ టు డోర్ పోగ్రామ్ ప్రారంభించడం జరిగినది అనంతరం గ్రామాలలో ఉన్న గ్రామస్తులుకు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు ప్రభాకర్ రెడ్డి కో-కన్వీనర్లు కాసుల వెంకటరమణ రమేష్ నాయుడుగ్రామస్తులతో మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు మీ సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని వారు సూచించారు ఈ పోగ్రాంలో క్లస్టర్ ఇంచార్జ్ ప్రభాకరరెడ్డి రంగయ్య సర్వేయర్ సురేంద్ర స్టూడియోమూర్తి బూత్ కన్వీనర్ లు మరియు గ్రామ ప్రజలుపాల్గొనడం జరిగినది

# ప్రతి ఇంటికి కూటమి ప్రభుత్వం 100% విజయవంతం

## సోడి వెంకటేశ్వర్లు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 4**



లక్కిరెడ్డిపల్లి మండలం, చౌటపల్లి గ్రామం లి బూతు నంబర్ 32 పరిధిలోని ప్రతి ఇంటికి కూటమి ప్రభుత్వ కార్యక్రమం 100% విజయవంతం అయిందని అనంతపురం గంగమ్మ తల్లి దేవస్థాన చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు ఆయన మాట్లాడుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు లక్ష్మీప్రసాద్ రెడ్డి మౌర్య రెడ్డి ,మండల అధ్యక్షులు మదన మోహన్ ఆదేశాల మేరకులి 'బూత్ నెంబర్ 32' ఇంటింటికి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తల్లికి వందనం, శ్రీ శక్తి పథకం, సబ్సిడీ గ్యాస్, అవ్వ తాతలకు పెన్షన్ 4000 మొదలగు ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ 100% విజయవంతం గా పూర్తి చేశామని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో గంగమ్మ గుడి చెర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్‌లి,మండల మహిళా టీడీపీ అధ్యక్షురాలు పూజా యాదవ్‌లి ఆదిమూలం గంగయ్య యాదవ్, కోనేటి శ్రీనివాసులు, గిరి, బడుగు శివసాయి, భార్గవ్, రెడ్డిశేఖర్, టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ద్వారకాతిరుమల వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడిగా రామాయణం నాగాచారి నియామకం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 4 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ద్వారకాతిరుమల గ్రామానికి సంబంధించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్సిపి) ఉపాధ్యక్షుడిగా బీసీ వర్గానికి చెందిన రామాయణం నాగాచారి నియమితులయ్యారు. ఈ నియామకాన్ని రాష్ట్ర మాజీ హోంమంత్రివర్యులు, పార్టీ ప్రముఖ నాయకురాలు తానేటి వనిత అధికారికంగా ఖరారు చేశారు.పార్టీలో బీసీ వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పించడంతో పాటు, స్థానిక స్థాయిలో పార్టీ సంస్థాగత బలోపేతానికి ఈ నియామకం ఎంతగానో దోహదపడుతుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డాయి.ఈ సందర్భంగా రామాయణం నాగాచారిని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘనంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ద్వారకాతిరుమల అభివృద్ధికి, పార్టీ సంక్షేమ కార్యక్రమాల అమలుకు నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా నాగాచారి పేర్కొన్నారు.

# రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలి

## ఎస్ఐటీ విచారణతో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: డాక్టర్ షేక్ మహబూబ్ వలి

**మార్కాపురం, ఆగస్టు 4 (జన సముద్రం న్యూస్)**



పేదలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న మాఫియాపై ప్రభుత్వం వెంటనే ఉక్కుపాదం మోపాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్ చేశారు.

మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ)తో సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులతో పాటు వారికి సహకరించిన అధికారులు, రాజకీయ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

రేషన్ గోదాములు, చౌకధర దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంచాలని సూచించారు. పేదలకు కేటాయించిన రేషన్ బియ్యం పూర్తిగా అర్హులైన లబ్ధిదారులకే చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నేడు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ అద్భుత అన్నదానం

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఆగస్టు 04( రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు )**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం లో ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం నేడు 05-08-2026 మధ్యాహ్నం ప్రత్యేకమైన అద్భుత అన్నదానం జరిపిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బేబీ చాన్ ఒక ప్రకటనలో తెలిపారు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి గౌరవ అధ్యక్షులు అరుణ రెడ్డి కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొంటారని వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య తెలిపారు.

# అద్వానంగా మారుతున్న ఇందుకూరుపేట - గోపాలపురం రోడ్డు



రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట నుండి గోపాలపురంలి వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా అద్వానంగా మారింది

గత 5 సంవత్సరాలుగా ఈ రోడ్డుకు ఎటువంటి మరమ్మతులు జరగలేదు. వాన వస్తే అంతా బురద, గుంతలు. ఎండ వస్తే దుమ్ము. 2 గ్రామాలకు చెందిన 2000 మంది ప్రజలు రోజూ ఇదే రోడ్డు మీద ప్రయాణిస్తున్నారు.

స్కూలుకి వెళ్లే పిల్లలు జారి పడుతున్నారు. అనారోగ్యం వస్తే అంబులెన్స్ కూడా రావడం లేదు. వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ కి తీసుకెళ్లడానికి రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇందుకూరుపేట - గోపాలపురం రోడ్డు కొత్త నిర్మాణం చేయాలని వాహనదారులు కోరుతున్నారు

# అటవీఅధికారులకు బిజెపిరాష్ట్ర నేతకొయ్యల ఏమాజి హెచ్చరిక



వేమనపల్లి :మండలం బుయ్యారం శివారులోని రైతుల భూములను బిజెపి మండల అధ్యక్షుడు రవికుమార్, బిజెపి నాయకులు పులగం తిరుపతి, కేశవరెడ్డి, గోవర్ధన్, లావణ్య, శ్రావణ్ కుమార్, నర్సింగ్ తదితరులతో కలిసి పరిశీలించారు. గత యాభై ఏళ్లుగా అనేక మంది రైతులు సాగు చేస్తున్న భూములను అటవీ శాఖ అధికారులు అక్రమంగా ఆక్రమించుకొని వారికి ఉపాధి లేకుండా చేస్తున్నారని అన్నారు. వారికి ప్రభుత్వం పట్టాలు కూడా మంజూరు చేసిందని తెలిపారు. అప్పటి నుండి రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. కానీ అటవీశాఖ అధికారులు ఇటీవల జోక్యం చేసుకొని రైతుల పై తప్పుడు కేసులు నమోదు చేసి జైలుకు పంపి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని చేలల్లో వెళ్లకుండా సాగు చేయకుండాఅడ్డుకుంటున్నారని అన్నారు. దీనివల్ల పేద రైతులు కష్టాలు పడుతున్నారని అన్నారు. వారికి అన్ని హక్కులున్నా అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం శోచనీయం అన్నారు. అటవీశాఖ అధికారులు రైతుల జోలికి పోవద్దని హెచ్చరించారు. అటవీశాఖ కార్యాలయాని బాధిత రైతులతో కలిసి ముట్టడిస్తామనిహెచ్చరించారు. ఈ రోజు రైతులతో కలిసి వారి భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముల్కల సత్యనారాయణ, ముడిమడుగుల శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు గుడ్ న్యూస్

## వాట్సాప్ ద్వారా సదరం సర్టిఫికెట్ల డౌన్‌లోడ్

ఆంధ్రప్రదేశ్‌లో దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. దివ్యాంగులకు సదరం సేవలు మరింత చేరువ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌లో భాగంగా ఈ సేవలను అందించేందుకు చంద్రబాబు సర్కార్ అడుగులు వేసింది. ఈ మేరకు రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కీలక వివరాలను వెల్లడించింది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సదరం సర్టిఫికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించినట్లు ఆర్టీజీఎస్ పేర్కొంది. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009కు 'హాయ్' అని మెసేజ్ పంపాలని, అనంతరం సదరం సేవలను ఎంపిక చేసుకోవాలని సూచించింది. మనమిత్ర ద్వారా దివ్యాంగులు సదరం స్లాట్ బుక్ చేసుకోవచ్చని, అలాగే స్లాట్ లభ్యతను తెలుసుకోవచ్చని తెలిపింది. అదేవిధంగా సర్టిఫికెట్లను కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వెల్లడించింది. ఈ సదుపాయాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కోరింది.

# కేంద్ర ప్రభుత్వ ఉచిత రేషన్ పథకం అమలు

## సర్పంచ్ వేణుగోపాల్



కొమరం భీం జిల్లా బారెగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ కోట వేణుగోపాల్ స్థానిక రేషన్ దుకాణాన్ని సందర్శించి పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్‌ను గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి, ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు, ఇప్పటివరకు ఎంతమందికి మూడు నెలల బియ్యం పంపిణీ పూర్తైంది, ఇంకా ఎంతమంది బియ్యం తీసుకోవాల్సి ఉంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే లబ్ధిదారులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# బీజేపీ శ్రేణులు ఆధ్వర్యంలో కేంద్రమంత్రి పుట్టినరోజు వేడుకలు

## బండి ముత్యాలమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

**మొగల్తూరు ఆగస్టు4 జనసముద్రం**



కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ సహాయ మంత్రి స్థానిక ఎంపీ భూపతిరాజు శ్రీనివాస వర్మ జన్మదిన వేడుకలు మంగళవారం మండల బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ ఆలయం వద్ద శ్రీనివాసవర్మ పుట్టిన రోజు పురస్కరించుకుని భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంపినిని చేశారు. అనంతరం శ్రీనివాసవర్మ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, మరిన్ని పధవులు అధిరోహించాలని కోరుతూ బండి ముత్యాలమ్మకు కార్యకర్తలు నాయకులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు కొల్లాటి చెన్నకేశవ, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి దాసరి బాబి, పులపర్తి రమేష్, బొరుసు శివ, దాసరి సాంబశివరావు, తిరుమాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 6 కోట్లు దాటిన నెల్లూరు రూరల్ ముఖ్యమంత్రి సహాయనిధి

## పేదల వైద్యఖర్చులకు ఉదారంగా సాయం



**నెల్లూరు, ఆగస్టు 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించి మరో రూ.47 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 54 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

మంగళవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 54 మంది బాధితులకు 47 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూటమి ప్రభుత్వం వచ్చాక రెండేళ్లలో 697 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.6 కోట్లు రూపాయల సాయం అందించడం సంతోషంగా ఉంది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నా పేదల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఆర్థికసాయం మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

## మండాది జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన

## దేశం కోసం మధ్యవర్తిత్వం 3.0 కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**వెల్దుర్తి మండలం, ఆగష్టు 04 ;**

దేశం కోసం మధ్యవర్తిత్వం 3.0 కార్యక్రమం గురించి వెల్దుర్తి మండలం మండాది గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం జరిగింది. మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు మరియు పల్నాడు జిల్లా శాఖ మంత్రి సభ్యులు మరియు మాచర్ల బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మరియు మండల న్యాయ సేవ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవా కమిటీ మరియు రాష్ట్ర న్యాయ సేవా కమిటీ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయ సేవా కమిటీ ఆదేశాల మేరకు ఆగష్టు 1 నుండి 7వ తేదీ వరకు దేశం కోసం మధ్య వర్తిత్యం 3.0 కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నామన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాచర్ల బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మరియు మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా హాజరై మాట్లాడుతూ.. ప్రజలు చిన్న చిన్న విషయాలకి గొడవలు పడి పోలీస్ స్టేషన్ కి మరియు కోర్టులకు వెళ్లి సమయాన్ని డబ్బును వృధా చేసుకుంటున్నారని, అంతే కాకుండా జీవితాంతం కక్షలు, కార్పన్యాలకు లోనై జీవితాన్ని దుఃఖ: సాగరం చేసుకుంటున్నారని కాబట్టి చిన్న విషయాలకు పోలీస్ స్టేషన్ లోకి, కోర్టులకి వెళ్లకుండా మీ గ్రామంలోనే మధ్యవర్తి ద్వారా సమస్యలు పరిష్కరించుకొని జీవితాన్ని సుఖ సంతోషాలతో గడుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాచర్ల మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు , పల్నాడు జిల్లా దిశా కమిటీ మెంబర్ మరియు




శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ.. మీరు కూడా విద్యార్థి దశ నుంచే గొడవలు పెట్టుకోకుండా సమస్యలు ఉంటే ఆ విషయాలను హెడ్మాస్టర్ కి చెప్పి పరిష్కరించుకోవాలిగాని ఆ గొడవలను ఇంటి దగ్గర మీ తల్లిదండ్రులకు చెప్పి వాటిని పెద్దవి చేసుకొని గొడవలు పెంచుకోరాదని తెలిపారు. అంతేకాకుండా మీ తల్లిదండ్రులు ఏదైనా సమస్యలపై గొడవలు పెట్టుకుని పోలీస్ స్టేషన్ కు వెళుంటే మీరు వారికి మధ్య వచ్చేత్వం గురించి తెలియజేసి మధ్యవర్తి ద్వారా సమస్యల పరిష్కరించుకోమని సలహాలు చెప్పాలని మెట్టు గోవిందరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కాశీం , మండాది జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం నాగ రాజకుమారి , లీగల్ వాలంటీరు, టీచర్స్ కృష్ణమూర్తి మిగిలిన ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి: తలారి రంగయ్య

## కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీ టౌన్ హాల్ సమావేశం




**కుందుర్పి ఆగస్టు 4 జనుసముద్రం న్యూస్ :**

నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గస్థాయిటౌన్ హాల్ సమావేశం మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, పార్టీ సీఈసీ సభ్యులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని విమర్శించారు. డీఎస్సీ నిర్వహణలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, దీనిపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలనిడిమాండ్ చేశారు. నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని కోరారు.

ఎన్నికల హామీ ప్రకారం అర్హులైన ప్రతి నిరుద్యోగికి నెలకురూ.3,000నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలోఉంచుకుని నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్మెంట్‌బకాయిలనుతక్షణమే విడుదల చేయాలని కోరారు.మాదినేనిఉమామహేశ్వరనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల కోసం వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని తెలిపారు. ప్రభుత్వం తన మొండివైఖరిని వీడకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, డీఎస్సీ అభ్యర్థులు, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జూలకంటి బ్రహ్మానందరెడ్డి,
మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు.

## జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన వివరాలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, రెంటచింతల మండలం, ఆగష్టు 04;**

మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా 5.8.2026 అనగా బుధవారం ఉదయం 9 గంటలకు రెంటచింతల మండలం, తుమ్మకోట గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాల నందు జరిగే శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొంటారని, సాయంత్రం 4 గంటలకు రెంటచింతల మండలంలోని మల్లవరం గ్రామంలో జరిగే నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు మల్లవరం గ్రామంలో కూటమి పార్టీల శ్రేణులు నిర్వహించే ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారం కార్యక్రమంలో పాల్గొంటారని శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

## రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 5న విద్యాసంస్థల బంద్‌కు ఎ.వి.బి.పి పిలుపు

- విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం ఎ.వి.బి.పి
- పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్




**నెల్లూరు, ఆగస్టు 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలోని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి బంద్‌కు పిలుపునిస్తున్నట్లు నగర కార్యదర్శి బొట్టికాయల గిరి తెలిపారు.విద్యా సంస్థల సమస్యల పరిష్కారం, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బంద్‌ను విజయవంతం చేయాలని ఏబీవీపీ పిలుపునిచ్చింది.ఏబీవీపీ విడుదల చేసిన ప్రకటనలో ప్రధానంగా రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.6,800 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది.డిగ్రీ సహా అన్ని ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యా సమస్యలను పరిష్కరించడంతో పాటు, విద్యార్థులకు కామన్ అకడమిక్ క్యాలెండర్ అమలు చేయాలని కోరింది.అలాగే సంక్షేమ పథకాలు, విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపాలని,పోస్టు మెట్రిక్ కళాశాలల్లో విద్యార్థుల వసతి సమస్యలను పరిష్కరించాలని ఎ.వి.బి.పి డిమాండ్ చేసింది.రాష్ట్రంలోని ప్రైవేట్ మెడికల్ కళాశాలల్లో ఏ కేటగిరీ విద్యార్థులపై అధిక ఫీజుల భారం పడకుండాన చర్యలు తీసుకోవాలని కోరింది.జీవో నంబర్ 77ను రద్దు చేసి పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వసతులు పెంచి ప్రైవేట్ అకాడమీల దోపిడీని అరికట్టాలని ఏబీవీపీ పేర్కొంది.అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేసి ఇంజినీరింగ్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేసింది.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 5న చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త బంద్‌కు విద్యార్థులు,విద్యా సంస్థలు సహకరించాలని ఎ.వి.బి.పి పిలుపునిచ్చింది.

## పేదల ఇంట వైద్య వెలుగులు100వ రోజుకు నారాయణ ఆన్ వీల్స్

- పేదల ఇళ్ల వద్దకే ఉచిత వైద్యం..
- కేక్ కట్ చేసి 100వ రోజు సంబరాలు జరుపుకున్న నేతలు, వైద్యాధికారులు
- నెల్లూరులో సెంచరీ కొట్టిన నారాయణ నేత్ర జ్యోతి,దంత సురక్ష
- 54వ డివిజన్ జనార్దన్ రెడ్డి కాలనీలో కేక్ కటింగ్
- వైభవంగా జరుగుతున్న ఉచిత వైద్య శిబిరం




**నెల్లూరు, ఆగస్టు 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు నగరంలో పేద ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా సాగుతున్న సంక్షేమ యజ్ఞం నేటితో ఒక మైలురాయిని చేరుకుంది. రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సొంత నిధులతో 3కోట్ల భారీ వ్యయంతో ప్రారంభించిన నారాయణ ఆన్ విల్ వాహనం ద్వారా నేత్ర జ్యోతి మరియు దంత సురక్ష ఉచిత వైద్య శిబిరాలు మంగళవారంవిజయవంతంగా 100వ రోజుకు చేరుకున్నాయి. నారాయణ ఆన్ వీల్స్ క్లినిక్ వాహనం ద్వారా నేరుగా ప్రజల ఇళ్ల వద్దకే ఉచిత వైద్య సేవలు అందిస్తూ మంత్రి నారాయణ ప్రజాదరణ పొందుతున్నారు.ఇందులో భాగంగా 54 డివిజన్లోని జనార్దన్ రెడ్డి కాలనీలో నారాయణ నేత్ర జ్యోతి దంత సురక్ష వందరోజుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా నాయకులు వైద్యులు 100 రోజులకు సంబంధించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం 53, 54 డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ జహీర్ మాట్లాడాతూ,నేత్ర జ్యోతి మరియు దంత సురక్ష ఉచిత వైద్య శిబిరాలు నేటితో విజయవంతంగా 100వ క్యాంప్‌కు చేరుకోవడం పట్ల జహీర్ హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు భిన్నంగా సంక్షేమం, అభివృద్ధితో పాటు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండటమే లక్ష్యంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో, ఇప్పటివరకు నేత్ర జ్యోతి ద్వారా 11,000 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 6,500 మందికి ఉచిత కళ్లద్దాలు, 200 మందికి పైగా ఉచిత శస్త్రచికిత్సలు పూర్తి చేశారని ఆయన తెలిపారు. అలాగే దంత సురక్ష ద్వారా 6,500 మందికి పరీక్షలు చేసి, 2,500 మందికి ఆస్పత్రులు మరియు నారాయణ ఆన్ వీల్స్ క్లినిక్ ఉచిత చికిత్సలు అందించారని పేర్కొన్నారు.

దీంతో పాటు గత వారంలోనే మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లో చదువుతున్న 10,000 మంది పేద విద్యార్థులకు 6,000 నుండి 7,000 విలువ చేసే ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారని జహీర్ వివరించారు. అలాగే పారిశ్రామికవేత్తల సహకారంతో నెల్లూరులోని 15 మున్సిపల్ హైస్కూళ్లను ఒక్కో పాఠశాలకు 15 నుండి 20 కోట్ల వ్యయంతో కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. సొంత నిధులతో ప్రత్యేక వాహనాలను నేరుగా పేదల ఇళ్ల వద్దకే పంపి వైద్య సేవలు అందిస్తున్న మంత్రి నారాయణ ని గెలిపించుకున్నందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంతోషిస్తున్నాయని, ప్రజలందరూ ఆయనను ముక్తకంఠంతో ఆశీర్వదిస్తున్నారని ఈ సందర్భంగా జహీర్ తెలియజేశారు.

అనంతరం వైద్యాధికారిణి డాక్టర్ సుధా మాట్లాడుతూ జనం కోసమే నేను, జనంతోనే నేను అనే భావనతో డాక్టర్ పొంగురు నారాయణ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని. ఒక వృద్ధురాలి కష్టాన్ని చూసి చలించిన నారాయణ గత మార్చి నుండి నారాయణ నేత్ర జ్యోతి మరియు నారాయణ దంత సురక్ష' కార్యక్రమాల ద్వారా ఉచిత వైద్య శిబిరాలను ప్రారంభించి, 5 నెలలుగా నిరంతరాయంగా నిర్వహిస్తున్నారన్నారు. సీనియర్ డాక్టర్లు, టెక్నీషియన్లతో నేరుగా ప్రజల వద్దకే వెళ్లి వైద్యం అందిస్తున్న ఈ శిబిరాల్లో ఇప్పటివరకు దాదాపు 1,100 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి 6,000 నుండి 7,000 ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారన్నారు.

అంతేకాకుండా, చిన్నతనంలోనే కంటి చూపు లోపాలను సవరించకపోతే భవిష్యత్తులో ఇబ్బంది ఎదురవుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి శనివారం విద్యార్థుల కోసం ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు.నెల్లూరు అంటే నారాయణ, నారాయణ అంటే నెల్లూరు అని కొనియాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నందుకు నారాయణ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఫీ, ఏజీఎం శేఖర్,కోఆప్షన్ సభ్యులు జమీర్, ప్రెసిడెంట్ షాహిద్, బి ఎల్ సి బాబు ,పద్మ ,హుస్సేన్ బీ తదితరులు పాల్గొన్నారు

## విద్య, వసతి, వికాసం కార్యక్రమం:- జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల




**నెల్లూరు, ఆగస్టు 4 : జనసముద్రం జిల్లా ప్రతినిధి :**

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల సమగ్ర అభివృద్ధికి జిల్లాలో నేటి నుంచి "విద్య. వసతి. వికాసం" కార్యక్రమం ప్రారంభం రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల ప్రత్యేక చొరవతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ హిమాన్సు శుక్ల కార్యక్రమంలో పాల్గొన్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

జిల్లాలోని 155 ఎస్సీ, ఎస్టీ, బీసీ, గిరిజన, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో పూర్తిస్థాయి మౌలిక వసతులు, అవసరమైన పరికరాలు, ఫర్నిచర్, వాషింగ్ మిషన్స్, ఆధునిక విద్యుత్ సదుపాయాలు, హైక్వాలిటీ వంటశాల పరికరాలు, స్పోర్ట్స్ మెటీరియల్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన వసతి కల్పించడమే కార్యక్రమం లక్ష్యం.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం.ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జన సముద్రం న్యూస్**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 04**




రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం మండాది సచివాలయ ప్రాంగణంలో మండల రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతులకురాజముద్రతోకూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గ్రామంలో చేపట్టిన రీ-సర్వే ద్వారా దాదాపు 1,395 మంది రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలనుఆయన అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. జగన్ రెడ్డి పాలనలో రైతాంగం సమస్యలను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు.దాదాపు 33 రకాల రైతు సంక్షేమ పథకాలనుఅటకెక్కించి,చోద్యం చూశారని మండిపడ్డారు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి, సర్వే రాళ్లపై, పట్టదారుపాసుపుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకుని రైతుల ఆస్తులను తాకట్టుపెట్టాలని కుట్ర చేశాడని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తీసుకొచ్చి.. మీ భూమి మీ హక్కు నినాదంతో రైతుల భూములను పరిరక్షిస్తున్నారనిచెప్పారు. దశాబ్ధాల కల వరికపూడిశెల ప్రాజెక్ట్‌నిర్మాణంపనులు వేగం పుంజుకుంటున్నాయని.., ఇప్పటికే రూ.80 కోట్లతో ఫారెస్ట్ క్లియరెన్స్ కు, భూ సేకరణకుకూటమి ప్రభుత్వం నిధులు కేటాయించిందని చెప్పారు. మరోవైపు నియోజకవర్గంలో జల్ జీవన్ మిషన్ పనులు శరవేగంగా జరుగతున్నాయని వచ్చే ఏడాది నాటికి ప్రతి ఇంటికి కులాయి ద్వారా శుద్ధ జలాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.క్షమారాణి, డిప్యూటీ తహశీల్దార్ కేతావత్ రాజశేఖర్ నాయక్, ఆర్.ఐ లక్ష్మీనారాయణ, మండల సర్వేయర్ శ్రీనివాసరావు, ఎంపీపీ సంజీవ్ రెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధుసూదన్ యాదవ్, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాస్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు కళ్లం రామాంజిరెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, గుజ్జుల పాపిరెడ్డి, వజ్రం నాయక్, రెడ్యా నాయక్,చెన్నారెడ్డి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యమే ప్రజలకు శాపం..!

- మండాది గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..!
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,
వెల్దుర్తి మండలం, ఆగష్టు 04:

గత పాలకుల నిర్లక్ష్యమే మండాది ప్రజలకు శాపంగా మారిందని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామంలో కూటమి పార్టీల శ్రేణులు నిర్వహించిన ఇంటింటింకీ తెలుగుదేశం.., ప్రతి ఇంటికీ మీ జూలకంటి కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న ఎస్సీ కాలనీ నుంచి ఆయన ఇంటింటి ప్రచారం ప్రారంభించారు.

కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న మంచిని ప్రజలకు కర పత్రాల ద్వారా తెలిపారు. నియోజకవర్గంలో వేల కోట్లతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.., గతంలో వైసీపీ అస్తవ్యస్థమైన పాలన కారణంగానే మండాదిలో అభివృద్ధి కుంటుబడిందని చెప్పారు. దాదాపు రూ. 8 కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలో ప్రతిపాదనలు తయారు చేసి, పనులు ప్రారంభిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలానే డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని వెల్లడించారు. జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి ఎద్దడిని పూర్తిగా అరికడతామని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంజీవ్ రెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రాజబోయిన మధుసూదన్ యాదవ్, వైస్ ఛైర్మన్ గుండాల శ్రీనివాస్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు కళ్లం రామాంజిరెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, గుజ్జుల పాపిరెడ్డి, వజ్రం నాయక్, రెడ్యా నాయక్,చెన్నారెడ్డి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# 8వ తారీఖున కొయ్యూరులో మెగా డీఎస్సీ సాధన కోసం వైఎస్సార్‌సీపీ నిరసన దీక్ష



జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 4

అల్లూరి జిల్లా కొయ్యురు మెగా డీఎస్సీ సాధన కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 8వ తారీకు అనగా శనివారం కొయ్యూరు మండల కేంద్రంలో నిరసన దీక్ష నిర్వహించనున్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా పార్టీ ఇన్‌చార్జి మత్స్యరాస విశ్వేశ్వర రాజు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కొయ్యూరు మండలానికి చెందిన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా విభాగం సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావు పిలుపునిచ్చారు.

కార్యక్రమానికి ఉదయం 10 గంటలకే వేదిక వద్దకు చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అంతర్జాతీయ గౌరవం పొందిన మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్.



జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది ఆగస్టు 4

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. వై. వెంకటలక్ష్మి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. నేపాల్‌లోని పోఖరా నగరంలో 2026 జూన్ 12, 13 తేదీల్లో నిర్వహించిన రెండు రోజుల అంతర్జాతీయ సెమినార్‌లో పాల్గొనేందుకు ఆమె ఎంపికయ్యారు.

సంస్కృత విశ్వవిద్యాలయం, భారత్ పంజాబ్ సభ, రష్యాలోని మాస్కోకు చెందిన విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ సెమినార్ నిర్వహించబడింది.

ప్రపంచంలోని పలు దేశాల నుంచి సుమారు 200 మంది పరిశోధకులు సమర్పించిన పరిశోధనా వ్యాసాల్లో డా. వై. వెంకటలక్ష్మి సమర్పించిన పరిశోధనా వ్యాసం ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సుధ మాట్లాడుతూ డా. వై. వెంకటలక్ష్మి సాధించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆమెను కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఘనంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

# కోరిన భక్తుల పట్ల కోర్కెలు తీర్చే కొండలో మారెమ్మ

-గొప్ప మహిమాన్వితురాలిగా భక్తుల నమ్మకం.
-ఆంధ్రకర్ణాటక ప్రజల భక్తి ఆరాధ్య దైవం.
-మారెమ్మ దేవతను భక్తిశ్రద్ధల నడుమ కోలుస్తున్న భక్తులు.
-మంగళ, శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు.



కుందుర్పి, ఆగస్టు 4, జనసముద్రం న్యూస్:

కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా వెలసిన కొండలో మారెమ్మ మండల పరిధిలోని జంబుగుంపల పంచాయతీ కలిగోలిమి గ్రామ చివరన పెద్ద కొండలో వెలిసిన అమ్మవారికి మంగళవారం రోజున విశేష పూజలు జరిగాయి అనంతరం పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని. అమ్మవారికి రకరకాల పూలమాలతో సుందరంగా అలంకరించి అమ్మవారికి ఒడిబియ్యం, గాజులు, సమర్పించి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతానం, ఉద్యోగం, పంటల అభివృద్ధి వంటి అనేక కోరికలు నెరవేరుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు మారెమ్మను తమ ఇంటి ఆరాధ్య దేవతగా భావించి ప్రతీ సంవత్సరం కుటుంబ సమేతంగా దర్శనం చేసుకుంటున్నారు.

ఆలయంలో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు, అర్చనలు నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు కొబ్బరికాయలు, పూలమాలలు, బెల్లం, నైవేద్యాలతో అమ్మవారిని పూజించి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో గిరిజనులకు అండగా నిలిచేందుకు ఎస్ హెచ్ జె ఫౌండేషన్ మినీ బ్లడ్ డొనేషన్ క్యాంప్

## - ఎస్ హెచ్ జె ఫౌండేషన్ ఫౌండర్ హర్ష జనపరెడ్డి పిలుపు



జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 4 :-

అల్లూరి జిల్లా పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన అనేక మంది ప్రజలు అత్యవసర వైద్య చికిత్సల కోసం విశాఖపట్నంలోని కేజీహెచ్ ఆసుపత్రిలో చేరుతుంటారు.

ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసూతి సమస్యలు, రక్తహీనత వంటి పరిస్థితుల్లో వెంటనే రక్తం అవసరమయ్యే సందర్భాలు తరచుగా ఎదురవుతున్నాయి. అలాంటి సమయంలో రోగుల కుటుంబ సభ్యులు రక్తం కోసం తీవ్ర ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఎస్ హెచ్ జె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు నెలలో మినీ బ్లడ్ డొనేషన్ క్యాంప్ కేజీహెచ్ హెచ్ బ్లడ్ బ్యాంకులో నిర్వహిస్తున్నట్లు ఎస్ హెచ్ జె ఫౌండేషన్ ఫౌండర్ హర్ష జనపరెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా హర్ష జనపరెడ్డి మాట్లాడుతూ, రక్తదానం అనేది ఒక మహోన్నత సేవ అని, ఒక యూనిట్ రక్తం ముగ్గురు వరకు ప్రాణాలను కాపాడే అవకాశముందని పేర్కొన్నారు. రక్తానికి కృత్రిమ ప్రత్యామ్నాయం లేదని, అందువల్ల ప్రతి ఆరోగ్యవంతుడైన వ్యక్తి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిరక్తదానంచేయాలని పిలుపునిచ్చారు.

రక్తదానం చేస్తే శరీరానికి హాని జరుగుతుందని, బలహీనత వస్తుందని, ఆరోగ్యం దెబ్బతింటుందని కొందరిలో ఉన్న అపోహలు పూర్తిగా అవాస్తవమని హర్ష జనపరెడ్డి స్పష్టం చేశారు. వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించే రక్తదానం పూర్తిగా సురక్షితమైన ప్రక్రియ అని, రక్తదానం చేసిన కొద్ది రోజుల్లోనే శరీరం తిరిగి అవసరమైన రక్తాన్ని తయారు చేసుకుంటుందని తెలిపారు.

రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరిస్తూ, క్రమం తప్పకుండా రక్తదానం చేయడం ద్వారా కొత్త రక్తకణాల ఉత్పత్తి ప్రోత్సాహం పొందుతుందని, దాత ఆరోగ్య పరీక్షలు ఉచితంగా జరిగే అవకాశం ఉంటుందని, శరీరంలో ఐరన్ మోతాదుసమతుల్యంగాఉండేందుకుతోడ్పడుతుందని, ముఖ్యంగా అవసరంలో ఉన్న ఒక ప్రాణాన్ని కాపాడిన తృప్తి జీవితాంతం నిలిచిపోతుందని పేర్కొన్నారు. అల్లూరి జిల్లాకు చెందిన విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, విద్యావంతులు పెద్ద సంఖ్యలో విశాఖపట్నంలో నివసిస్తున్నారని, వారందరూ సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేస్తే గిరిజన ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని హర్ష జనపరెడ్డి కోరారు. ఈ మినీ బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లో పాల్గొనడానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని, క్యాంప్ నిర్వహించే తేదీ, సమయం,త్వరలో అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే వారు లేదా మరిన్ని వివరాల కోసం 9182047494 నంబర్‌ను సంప్రదించాలని ఎస్ హెచ్ జె ఫౌండేషన్ ఫౌండర్ హర్ష జనపరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఇంటింటికీ టీడీపీ ప్రచారంలో దూసుకుపోతున్న గౌతమ్..!





జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 04

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల నియోజకవర్గంలో చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం.., ప్రతి ఇంటికీ జూలకంటి ప్రచార కార్యక్రమంలో టిడిపి యువ నాయకులుగౌతమ్‌జూలకంటి దూసుకుపోతున్నారు. మంగళవారం పట్టణంలోని 26వ నందు తన 8వ రోజు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. వారం రోజులు పాటు చేస్తున్న ఇంటింటి ప్రచారంలో యువ నాయకులు ప్రతి ఇంటికి తిరిగి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్నసంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రభుత్వం ఏపి పథకాలకు, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిందో అర్థమయ్యేలా వివరిస్తూ సంబంధిత కరపత్రాలను అందజేస్తున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుంటూ.., తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలను, కూటమి పార్టీల శ్రేణుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ముందుకు సాగుతున్నారు.

ప్రజా సంక్షేమానికి, ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంత ప్రాధాన్యతఇస్తున్నారోవివరిస్తూ.., నియోజకవర్గంలో ఇప్పటికి వేల కోట్ల నిధులను కేటాయిస్తున్నారని.., అందుకు తగ్గట్లు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ప్రజాశ్రేయస్సుకు పెద్దపీట వేస్తూ పాలన సాగిస్తున్నారని ప్రచారంలో హైలెట్ పాయింట్స్ రేజ్ చేసి ప్రజలతో మమేకం అవుతున్నారు. 26వ వార్డు నందు ఇంటింటికి ప్రచారంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, షేక్ జానీ, కొమెర అనంత రాములు, కజ్జం సైదయ్య, యలమంద, షేక్ మైనా, అన్వర్ బాషా, మస్తాన్ వలి, నాగూరు, సయ్యద్ మత్తు చంటి, గణేష్, కండె పార్వతి, శాంతి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# మాట్లాడుతున్న సూపర్వైజర్ కె సుబ్బమ్మ . అమృతుం కన్నా మిన్న తల్లి పాలు.



జన సముద్రం న్యూస్ ఆగస్టు 4 ,పుల్లల చెరువు .

పుట్టిన బిడ్డకు తల్లి పాలు అమృతంతో సమానమని అంగన్వాడీ సూపర్వైజర్ కే. వి. సుబ్బమ్మ అన్నారు. మండల కేంద్రమైన పుల్లల చెరువు లో ఎస్ టి సెంటర్ 2 అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను సూపర్వైజర్ సుబ్బమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బమ్మ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు మెరుగైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని ఆమె అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని ఆమె తెలిపారు. అందరూ తమ పిల్లలను అంగన్వాడి కేంద్రా నికి తొలి పలుకులు, తొలి నడక అందించే శక్తీ అంగన్వాడి సిబ్బంది కి ఉందని అన్నారు. ఆ విధంగా ప్రభుత్వాలు అంగన్వాడీ సిబ్బంది కి శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి గర్భిణీ బిడ్డలు పుట్టిన వెంటనే తల్లిపాలు అందించడం వల్ల బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన వివిధ వైరల్ ఇన్ఫెక్షన్లు తొలగిపోతాయని ఆమె డెమో ఇచ్చి చూపించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు ఆరోగ్య పరంగా అమృతం: సిడిపిఓ జహ్రాబి





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 4

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యపరంగా అమృతంతో సమానమని లక్కిరెడ్డిపల్లి సిడిపిఓ జహ్రాబి పేర్కొన్నారు లక్కిరెడ్డిపల్లి మండలం మర్రిచెట్టు వద్ద రవీంద్ర నగర్ అంగన్వాడి సెంటర్ నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సిడిపిఓ జహ్రాబి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు సిడిపిఓ గర్భవతులు బాలింతలు కు తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యపరంగా అమృతంతో సమానమని అందువలన ప్రతి తల్లి కచ్చితంగా పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని పేర్కొన్నారు ఆరు మసాల వరకు తల్లి పాలు కచ్చితంగా ఇవ్వాలని తెలియజేశారు ముర్రు పాలలో ఎక్కువ ప్రోటీన్స్ కొలెస్ట్రాల్ ఉండడం వలన బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెంపొందించడమే కాకుండా బిడ్డ శరీర ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వలన తల్లి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సూపెర్వైజెర్స్ రూపలక్ష్మి, హుసేనమ్మ, అంగన్వాడి టీచర్లు, శైలజ, భాగ్యలక్ష్మి, వరలక్ష్మి,హరిత,శ్రీదేవి అంగన్వాడీ సహాయక రాలు లక్ష్మిదేవి బాలింతలు, గర్భ వతులు, పిల్లలు, వారి తల్లులు పాల్గొన్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136